శ్రీ

సుఖమంజరీపరిణయము.

నూతనమగు.

తెలుఁగు నాటకము.

ఇది

బళ్ళారిలో వకీలుగానుండిన

కీ.శే. కోలాచలం శ్రీనివాసరావుచే

రచియింపఁబడినది.

కె. శత్రుఘ్నరావుచేఁ

ప్రకటింపఁబడియె.

రెండవకూర్పు.

బళ్ళారి.

1924

వెల రు. 1—0—0

పీఠిక.

పండితోత్తములారా:—

నాటకంబులు దృశ్యంబులుగాన, నటులకనువయుక్తముగా నుండులాగు కొద్దిగాను, రసవంతముగాను నుండవలెనుగాని ప్రబంధములరీతిఁ జెందవ్రాయఁగూడదని నా మిత్రులుగొందఱభిప్రాయపడి మందలించిరి. వారితాత్పర్యంబుయుక్తమేను. అయినను నేనొకించుక విన్నవించెద. గ్రంథకర్తలు వెలువక నాటకంబులు వెంచి వ్రాయుతాత్పర్యంబే మున్న నవి శ్రావ్యములుగా సైతముండిన మేలనియు బ్రదర్శించువారందునఁ దేభాగముకథాసరణికి సుపయుక్తంబగునో దానిని వేఱుపఱచి ప్రదర్శింపవలెననియు వారియుద్దేశ్యము. ఇటుల నేయింగ్లిషు నాటకములు. అటుగాదేని యేనాటకముగాని బ్రదర్శింపసాధ్యంబుగాదు. రెండవకారణంబేమన్న, ఇప్పటికాలంబులో బ్రతిపట్టణంబులోను నాటకసంఘంబు లేర్పడి యక్షరజ్ఞానశూన్యులు సైతమాడి వారివలె పాఠము నేర్చుకొని వేషంబులుధరించి రంగస్థానమలంకరించి యుక్తాయుక్తంబులు దెలియక వ్యస్తావ్యస్తముగా సంభాషించి రసస్ఫూర్తిగల పదములందు రసభంగంబుగలిగించి తమచేతనయినంత సామర్థ్యంబుచే నాటకంబు నెఱపంబూనుదురు. ఇదియజ్ఞానదోషము. అట్టివారికినివిదుస్సాధ్యంబుగా నుండవలెననుట వేఱొకకారణము.

నాటకంబునకుఁ బాటలేముఖ్యమని కొందఱితాత్పర్యము. పద్యంబులంతకంటె ముఖ్యమనినాతాత్పర్యము. కారణంబునక్కఁగా రోచింపుడి. ప్రస్తుతకాలంబులో నాడెడినాటకంబులలో సంగీతంబే ముఖ్యముగానున్నది. ఎందుకు? పద్యంబులలో రాగాలాపన సేయకూడదా? అంతమట్టుకు సంగీతము నాటకంబునకుఁ జాలదా?

పండితులగువారు సంస్కృతనాటకంబులనుఁబట్టి తెలుఁగునాటకంబులను దోల్చుటపొసఁగదు. సంస్కృతము దేవభాషగాన నాటకంబులు దివ్యముగానుండును. పైఁగా నాభాషయందిమిడికపుట్టును. గాన తెనుఁగున రెండువృత్తంబులలోనుండెడి యర్థంబు సంస్కృతంబున నొకయనుష్టుప్ శ్లోకమునందిమిడింపనగు. పైఁగా తెలుఁగునాటకములు పామరులకు సైతమర్థమయ్యెడులాగునను కథాసరణి దెలియులాగునను నుండవలెనుగాన నెందుకస్థూలముగా వ్రాయవలసివచ్చును.

ఈసుఖమంజరీనాటకము సునందనీనాటకంబుఁబలె నవీనమేను. ప్రత్యంశమున్ను వేఱువఱుపవేఱుపడిన భాగంబెచ్చటనయిన నుండునుగాని మొత్తముపయినఁజూచిన నూతనంబుగా నుండుననుటకు సందియంబు లేదు. ఒకరాజకన్య తాఁగోరినవరుని ప్రతిమ నుస్వయంవరమ్మునఁగామించెనని చరిత్రకారుఁడొకఁడు వ్రాసియున్నాడు. దానింబట్టి యేయీనాటకంబు గల్పించితి.

ఈనాటకంబున ముఖ్యాంశంబులు వదలకమిగతకథను సోదెబలెవిస్తరించి తెలవకపూర్తికరించితి. నాటకంబుఁ జూచువారుప్రదర్శింపంబడని కథనుదామూహింపవలసి కదిగానుండును.

నాటకంబు వ్రాయుటయందు లక్ష్యలక్షణోల్లంఘన సేసియుంటినేని పండితవరు లానివలయంబున సనుమన్నించుటరయేగాక వానినాకుం దెలుపుదురని ప్రార్థించెద.

20 డిశంబరు 1895. సుజనవిధేయుఁడు,

బళ్ళారి. కోలాచలం శ్రీనివాసరావు.

శ్రీ

శ్రీరామాయనమః.

కథాప్రారంభమునందు కవిచేయు దేవతాప్రార్థన.

శా॥ శ్రీరాజిల్లరమాపధూటివసుధస్నీతాఖ్యజన్మింపనా
నారీరత్నముఁజేరి - భామ ! మును నేనాథుండనీకన్బుఁబ
ల్గారామంబులుఁబల్కి శంకరునివిల్ఖండించి నమ్మించె, నే
వీరుండారఘువీరుఁడిచ్చుఁ గవితావిఖ్యాతినాకున్బువిన్.

మ॥ పతినిందించెడువానిఁ దండ్రియనఁబాపంబంచు దాక్షాయణీ
సతిజన్మాంతరమొందిహైమవతియై సామేను దానొందెనే

నతదేవప్రభుసత్త్రిశంభుఁడొసఁగు నానార్థవాక్చాతురీ
వితతఖ్యాతియు వీతగర్వమతియు న్విద్యావిశేషంబులున్.

శా॥ నన్ను న్గంటివి గాన నష్ట మగునే నన్నంటఁ గానంచుఁ దా
నెన్నో నీతులు వాణి నల్కవిని-యోఘింటి-జగంబంతయు
న్గన్నా నొక్కొకకారణంబున నినున్గన్నాడ నాకాంతగా
మున్నే యంచను ధాతయీఁను లమహోముఖ్యార్థసంసిద్ధులన్.

మ॥ ఘనుని న్నెన్నని దోసకారియను చుస్థగుండనంచున్నను
న్గనఁగాఁ జెల్లదు-కారణంబు వినుము-నిన్గన్న య్యను న్వెన్నుఁ దా
తను నే నెన్నితి ముస్సు గౌరవము గా-దప్పన్న మన్నింపరా
వెనకయ్యా నినుఁ గొల్తు నీకృతికి నిర్విఘ్నంబుఁ గావింపరా.

ఉ॥ నమ్మితి నమ్మ నీదయనె-నామది నెన్నె దనమ్మ యెల్లకా
లమ్ముల నీగుణమ్ముల నె-లగ్గొన గూర్పఁ గఁజాలు మేలువా
క్యమ్ములనియ్య నాదుగసనాంతర సీమ వసింపు మమ్మ-యో
బమ్మకుఁ బట్టుకొమ్మవగు భారతి-భాగ్యవతీ-సరస్వతీ.

ఉ॥ చెన్నలరారు గ్రంథములు సెప్పియశంబు దిశల్వెలంగన
భ్యున్నతిఁ గన్న సత్కవుల నుల్లసమూడకయుంట-వారినే
నెన్నెడు కన్న నత్యధిక మీర్ష్యము హెచ్చిన పాపికాలమం
దన్నను సభ్యులన్నిము హృదంబుజమందుఁ దలంచుటొప్పదే.

ముఖ్య పాత్రలు.

పురుషులు.

దురాగ్రహుఁడు ... ...ఉదయపురి రాజు.
సుమతి ... ... ,, రాజుమంత్రి.
ప్రతాపుఁడు ... ... ,, సేనాధిపతి.
విజయసేనుఁడు... ... ...మాళవపురి రాజు.
సాయన్న, మాయన్న — మాళవపురి రాజువద్ద సర్వాధికారమునొందిన యుద్ధవంచకులు.
ప్రద్యుమ్నుఁడు = జయపురిరాజు, కథానాయకుఁడు.
సంజయుఁడు = రాజుచెలికాఁడు.
ప్రచండవర్మ = రాజుసేనాధిపతి.
హిరణ్యం, బ్రహ్మయ్య — ఉదయపురినుండు వడ్లంగులు.
రజపుట్ సింగు, జస్వంతసింగు — జయపురిరాజు భటులు.
సూరుఁడు, పేరుఁడు, మారోడు — మాళవపురి రాజు నీచభటులు.

స్త్రీలు.

సుఖమంజరి = ఉదయపురిరాజుబిడ్డ (కథానాయిక.)
సీత, చారులోచన, తార — సుఖమంజరి చెలికత్తెలు.
వరలక్ష్మి, పార్వతి — మాళవపురిరాజుయొక్క భటులభార్యలు.

సుఖమంజరీ స్వయంవరంబునకు ననేకదేశాధిపతులువచ్చియుందురు, వారురంగస్థానముం బ్రవేశించి యాసనంబలంకరించుటదప్ప వేఱెద్దియుఁజేయరుగాన వారినిం దుచ్చరించుట యనావశ్యకము.

సుఖమంజరీ నాటకము.

ప్రథమాంకము - ప్రథమరంగము.

సూత్రధారుఁడు, విదూషకుఁడు, నటి.

నాంది.

సూత్రధారుఁడు.

శా॥ శ్రీరామా, రఘురామ, రాఘవ, నినుఁ బ్రేమించు సద్భక్తిచే
హేరాళంబుగఁ బూజసల్పుదును సాహిత్యకంజపీఠంబునన్
బోరామిన్దగ నిల్చి నాటకము సంపూర్ణంబు సేయింపరా
ధీరా: దాశరథీ: సుధీనవనిధీ; దీవ్యత్కృపాంభోనిధీ.

అనుబంధము 1.

సభికులందఱు మించిన దయచే సముచితంబుగ ననుం గారవించి నూతననాటకం బొకటి యీరాత్రిం బ్రదర్శింపఁ గోరిరి. తెలివిలేక వచ్చినను విదూషకుఁడు నటి రాకయున్నారు. గతి యేమో.

(విదూషకుని ప్రవేశము.)

విదూషకా! వచ్చితివే. ఇంతయాలస్యమేల సేసితివి?

విదూ:— కారణంబడిగెదవో అది నేఁజెలిపెదునంతలోఁ దెల్లవాఱును. కార్యంబు నిలిచిపోవును. నీకు నెద్దిసమాధానము?

సూత్ర:— కారణంబు సంప్రయోజనంబు లేదు. కార్యమే ముఖ్యము. విదూషకా! నటిరాకయున్న దేల?

విదూ:— శిల్పిచే మొగంబు దిద్దించికొనుచునో, లేక, చాకలిచే శరీరము తికించికొనుచునో యుండవచ్చును.

సూత్ర:— ఏమి? యటుమాటలాడెదవు. నటియట్టిపనికి మాలినదా?

విదూ:— నటి యొకర్తయే గాదు. ప్రపంచంబులోని స్త్రీలందఱట్టివారే!

సీ॥ కురులకు మెఱుఁగిడి కుదురుగా దువ్వుచు
బొపటసరి సేయు పనులయందు
ముఖమజ్జనము సేసి ముకురముఁ జేబట్టి
కొనితిలకముదిద్దు పనులయందు
దుప్పాలువనుగట్టి దువ్వాను విడలించి
పట్టించు, పైఁదెచ్చు పనులయందు
వెలలేని సొమ్ములు వెలికగుపడురీతిఁ
బైటను సవరించు పనులయందు

ఆ॥వె॥ ఎడమ కేలనద్దమిడికొని మొగమిటు
లటులద్రిప్పికొప్పునమరఁగాంచి
విప్పికట్టి మరల విప్పికట్టఁగఁజూచు
పనులఁగాలమెల్లఁ జను చెలులకు.

మిత్రమా! ఈకీలిసుందరాంగులు మందిరంబునందు నమ్ముమునందే శృంగారంబునకుఁ బాటువడుచుండ నిట్టిసభకు రావలయుననిన నెంతపాటువడిరొకరో దైవంబెఱుంగు. రిక్తంబు పెదలునంతపట్టక మొగరంబుగ దెగి, కురులాడుచు అకుఁదలదువ్వి, శరీరంబు మోయఁజాలనన్ని యాభరణంబులు దొడఁగి, తమనీటు, నీటుగానద్దంబున మాటిమాటికింగని, పుడమిపైనడుగిడిన నైచ్ఛటమాయునో యనిపడఁకుచు నడచురు.

సూత్ర:— విదూషకా: నటిరొంతటి నేర్పరి, రొంతటి చదువరి, నీకుం దెలియదా?

వ్రేలుచూపిన హస్తంబు దిగమ్రింగునంతటి తకలినియది. నీవు పలికిన కొంటమాలిన పనులు సేయునట్టిది కాదు.

విదూ:— నిజము. తామునిగినదే గంగ, తామెచ్చినదే రంభ.

సూత్ర:— ముంజేతికంకణంబునకద్దంబేల?

(నటిప్రవేశము.)

అనుబంధము 2.

నటీ, ఏమియింతయాలస్యంబు?

నటి:—ఆర్యపుత్రా ! గడియయుండుమింతైన నదియాలస్యంబులోగణనసేయఁద గునా ? మీరేమిపురుషులాక్షణంబునంకొక్కాఁయి, తలగుడ్డవేసికొని సభల కువత్తురు. స్త్రీలో, తమకుదైవంబిచ్చినసొమ్ములకుం జేరికగాబరులసొమ్ములుగొన్ని తెచ్చియలంకరించికొనిగాని సభలకుఁజ్చెదరు. అప్పనికంగామినులకించుక యవకాశంబుగావలయుఁగదా.

విదూ:—నిజము-నిజము నీవురాకము న్నే, నేనీకారణంబు దెల్పితిని.

సూత్ర:—నటీ. ప్రొద్దుపోయెను. నాటకమునకు నుపక్రమింతము.

నటి:—ఆర్యపుత్రా, ఏనాటకము.

సూత్ర:—సుఖమంజరీనాటకము.

నటి:—ఎవరురచించినది?

సూత్ర:—సీ॥ వ్యాఖ్యానకర్తయైవహికొక్కమల్లినా
థార్యుఁడేకులమునవతరించి
అట్టికులంబునఁబుట్టిసర్వజ్ఞత
నెసఁగుగంగాధరుండెవనితాత
సేతుపత్యాఖ్యచే భూతలంబునబుధ
మానితుండయ్యెనెవ్వానితండ్రి
వేంకటరామయ వేంకటరాయల
న్భానుతోదారులెవ్వానిభ్రాత
గీ॥ లెలమియచ్చమాంబయెవ్వనిజననియా
భూసురుండుశ్రీనివాసుఁడనఁగ
నాహ్వయంబునొందిన్యాయవాదిగనుండి
నాటకంబుసేసెనాతివినవె.

నటి:—ఆర్యపుత్రా, ఆనాటకంబులోని కథయేమి?

సూత్ర:—నటీ! సుఖమంజరియనియెడి యుదయపురరాజనందన తాఁగోరినవరుని సాహసించి పెండ్లియాడెడనావసపసంగలిగిన చెలినివారింపఁజేయుట.

నటి:—అటులయినఁగాలంబు వృథాపోనేల? నేనేమిసేయవలెను?

సూత్ర:—ఇదివసంతఋతువుగాన దీనివర్ణింపుము.

నటి:—కం॥ జీవనముమధురతనుగనె
మావులుచివురులనుగనెనుమల్లెలరుదుగా
తావులుగనెముగని యెడన్
భావజునను రాగమహిమభామగనెనపా.

విదూ:—వైవర్ణనసాకరుచింపదు. నేవర్ణించెదవినుము.

కం॥ జాతిమహిమలేకయ్యెఁగు
జాతిశయముహెచ్చె భువనజాతము లెల్లన్
రీతి సెపితత్తమయ్యెన
హాతరులంద్విజకులంబుహాయనిసేరన్.

సూత్ర:—ప్రాడ్వర్యోడిని, వైశంబెవోయి పాత్రాయిత్తంబుసేయుమా?

విదూ:—హా-హా- భోజనంబునకా?

సూత్ర:—కాదు. పాత్రాయిత్తమననాటకంబున రాఁదగిన పాత్రలను సిద్ధపఱచుట.

విదూ:—ఓ-ఓ. అటులనా. అపని నటిసేయుఁదగినదే.

నటి:—ఆర్యపుత్రా! ఏపాత్రలను ప్రారంభమునఁ బ్రవర్తింపఁగోరితివి?

సూత్ర:—నటీ! ఉదయపురియుద్యానవనంబున సుఖమంజరి చెలికత్తెలంగూడి విహారాదివేడుకలనుండుట జయపురాధినేతయగు ప్రద్యుమ్నుండాకస్మికముగఁ గనుట. వారికిఁ బరస్పరానురాగంబు పొడవుట. ఈమొదలగుపాత్రలుగలరతిగంభముచున్నను నేనుప్రారంభంబవచ్చి సాహాయ్యపడిసేద.

నటి:—మంచిది. (నటినిష్క్రమము.)

సూత్ర:—విదూషకా! నాటకము ప్రదర్శింపకనున్నే సభికులయనుగ్రహంబుగోరుట శ్రేయంబుగాన వారినివేఁడికొనెదము.

సీ॥ వేదవేదాంతాదివిద్యాధికతమించి
పేరొందియున్నట్టి విప్రులార
చ్యుతిలేనిసామ్రాజ్య సుఖభోగమునమించి
భోజరాజునుబోలు రాజులార
క్రయవిక్రయంబులఁగపటమించుకలేక
వాసికెక్కినవణిజులార
కృషికర్మచేగడుకీర్తి సమార్జించి
సుగుణసంపన్నులౌ శూద్రులార

గీ॥ హెచ్చుతగ్గులుగల్గిన హేళిసేయ
బూనకుఁడి వేఁడెదము మిమ్ముఁ బూర్ణమమత
నుంచి నాటకమును గాంచి యోగ్యమందంచు
ధన్యులను మిమ్ముదలఁతు మోమాన్యులార.

విదూ:—ఏమియిది? నీవుచదివిన ఘాఁదనుఁడవని నాకుండోఁచెడు. నీవుగోరినయా జినగుణసంపన్నలు నీతప్పులుక్షమింతురు. ఒప్పులు మెత్తురు. వారినిఁగోరనియాడ నేల. తప్పులనుజూచియు నొప్పులనుజూచియుఁ బరిహాసంబుసేసి నాటకంబునఁ బొందుపసేయువారినిగదా నీవుముఖ్యముగా వేఁడవలెను. వారియనుగ్రహము గదా ప్రస్తుతమునీవిచ్ఛయింపఁదగినది?

సూత్ర:—అట్టివారీసభయందు లేదుగాన నేవేఁడుటయు నావశ్యకము.

విదూ:—లేకయుండవచ్చును. సందియంబేల. వారికినిఁగోపంబు రానటుల వేఁడుము.

సూత్ర:—అట్టివారిని నీవే ప్రార్థింపుము.

విదూ:—మంచిది వినుము.

సీ॥ ఎదఁజీల్చిచూచినమొదలియుక్కరమైన
వీక్షింపగాలేనివిప్రులార
విప్రులజడిపించివెయ్యాలుపస్నులు
రాఁబట్టికొనఁజూచురాజులార
కాంతకుసైనసుకపటంబుసూపక
వస్తువులమ్మనివణిజులార
చోరులైకొల్లగసొమ్మునార్జింపుచు
సొక్కి గుమ్మరునట్టిశూద్రులార

గీ॥ మిమ్మునమ్ముచునీనాటకమ్మునాడ
నొప్పితిమిగానమీరిపు డూరకుంట
మాకుఁబదివేలటంచునుమదిదలంతు
మిదినిజముపుణ్యజనులార యీశునాన.

సూత్ర:—బాగాచీకటిపడి. ప్రొద్దుపోయెను. మనము వెళ్ళవలెను.

(నిష్క్రమణము.)

ద్వి తీ య రం గ ము.

ఉదయపురి ప్రాంతమందలియుపవనము.

సుఖమంజరి, సీత, చారులోచన, ప్రద్యుమ్నుఁడు, సంజయుఁడు.

హరిగతిరగడ. వనవిహారము.

అ ను బం ధ ము 8.

సుఖ॥ సుదతిరో సురపొన్న సుబొందుచులత । సుఖముసుకెంపెదుసొబగులఁజూడవె
చారు॥ మదవతిమగల్లతిరినమగునల । మనమునమనసిజామోదములుగూడవె
సీత॥ కలికిలికుచద్రుఁగొమ్మనునంటుగ । గట్టినబాలరసాలముగనవె
సుఖ॥ వెలదీబులుకుకాలమునకమున్నే । వెలయునుపున్నవతిగనదివినవె

చారు॥ కాలరో భూజము గూడిన కొమ్మలు । ఫలభరితములై వ్రాలెను జూచితె
సీత॥ చాలునె యిచ్చటి శాఖలు ; లతచే । జారుదు మచటికి రమ్మను గాంచితె
సుఖ॥ పదరే పోదము మనకేమిటికే । పడతిరో పిలచిన పలదను పంకిసలు
చారు॥ తుదిరాత్రిరో పోవలదటనుం చెను । మదనుండు గాన వెవదు నగు ములుకులు
సీత॥ మొదటనె దేహము లేదంట మరుండెటు । ముదిశరో బాణములంటగజాలునె
చారు॥ మదపతి దేవర హాస్యమూఁ జెల్పగ । మనుజుల వశమే మాటలు చాలునె
సుఖ॥ చదివిన చాతుర్యము చేసీవిటు । చానరో ప్రేలుట వినువా రెవ్వరె
సీత॥ అదినిజము దినిజమాడి గివిభలా । యయ్యారే యందఱు వినినవ్వరె
సుఖ॥ అనుదినము నమనమంటుచు నుండెడి । యలరులగు మియుట యుంగజు నలుగులు
సీత॥ మనము దిన దినము మని జోడు చిలుకలు । మానినియట చురుండెక్కెడు పులుగులు
సుఖ॥ చాలునె చాలునె వినఁ జాలనె నే । చానరో యీకో లమాలిన సుద్దులు
సీత॥ మేలనిపీనుల వినవ, చింతలుగా । మెలఁతపలికి చెలి చనుమన బుద్ధులు
చారు॥ (కోప) మదవతులారా మదము నహితముగు । మాటలు హాళి రొయు నర్వఁగఁబోలునె
సుఖ॥ మదతో నీపలుకులు మా చెవులకు । ములుకులుగానున్న వియిఁకఁ జాలునె.
చారు॥ చెలులారా! నేనచటికి రాఁజాలను. అచటిసుఖాతృప్తంబు మీరే దూఱఁగొనుడు.
సీత॥ సుఖమంజరీ! చూచితే మన చెలిమాయలు. కాళ్ళతీవ్రతచే మన వెంటరాఁజాలక మనము చటికిఁబోఁగూడనని భీతిగలిగించుచున్నది.
సుఖ॥ ఇట్టిగుడ్డి బెదిరింపులకు బెదరువారము మేము. చారులోచన యిచ్చటనే యుండనిమ్ము. మనమాదిక్కు బోయివత్తము.

(అనుచు సుఖమంజరి, సీత, పోవుట.)

(సంజయుని ప్రవేశము.)

సంజ॥ కం॥ మునుతన్ను వదలిపోయిన
ఘనుఁడు వసంతుండు మరలఁగనవచ్చెను నే
సునమలరస్థా డెదినను
వనరమున లపుల కుపల చివరుండ జెయ్యనొకో.

లేకున్న ముందు ప్రయాణంబు మఱచియుండు నేల? నిజము. వానికందర్ప సౌందర్య దర్పంబుగని వనదేవత తన మోహపాశంబుచే బంధించినది. ఇప్పుడు నేనిచట నూరకున్న రాజ్యంబునందలి కార్యంబులు చెడుగాన నీ వనంబుసొచ్చి నెచ్చెలి యునికి విచారించెద.

(అనుచు వనంబుదూఱి చారులోచనం గనుట.)

చారులోచనా! జయపురిరాణీ యుపవనంబుసొచ్చె తంటివే?

చారు:—(స్వగతము.)

(ఆహా! నాపేరు వీనికెట్లు తెలిసె. వీఁడెవఁడుండును. అడిగెద.) నీవెవరు?

సంజ:—అమ్మా! జయపురిరాజు నెచ్చెలిని. సంజయుఁడని నను బిలిచెదరు.

చారు:—అయ్యా! ఇటకేల వచ్చితిరి?

సంజ:—అమ్మా! నా నెచ్చెలివచ్చి వనంబుసొచ్చి రాకయున్నవాఁడు. వానిన్వెదక వచ్చితి. వాఁడెచ్చట యున్నవాఁడో కనియుండినఁ దెలుపుమా.

చారు:—అయ్యా! పురుషులెవ్వరైనున్నవారని చూచుదాననుగాను. నా చెలికత్తెలా దిక్కునంబోయి రాకయున్నారని కాచినదానను.

సంజ:—అమ్మా! నీచెలికత్తెలెవ్వరు.

చారు:—ఈ యుదయపురి రాజనందన సుఖమంజరి, దానిచెలి సీత.

సంజ:—(స్వగతము) (సుఖమంజరి త్రిలోకసుందరియని వినియుంటి. నా నెచ్చెలినప్పుడూరుఁడు. వారిరువురికీ వనంబున సమాగమంబైయున్నదని నేనూహించెద. వారివెదుకజాడ నేబోయెద) అమ్మా నేబోయి నారాజవరునిం బిలిచికొని వచ్చెద.

(అనుచు వనంబున మఱియొక దిక్కునంబోవుట.)

సుఖ:—కం॥ వనజాననమనకీనన
ఘనమగుమన్ననలు సేయుఁగనుమా.

సీత:— యహా; నీ. తనుమహిమనుదీనికి దీ
వనలిప్త స్తువాసినినీఁగవనితాకరుణన్.

సుభ:—ఇట్టితావులుగలతావులు, భావజునిబాణములక్రోవలని మనచూరులోచన మాంద లించె. అదిరెుట్టిముగ్ధరో - మంచిదిచెలీ - మనమాతావునకు నీదిక్కునుండ బోదము.

(వేఱొకమార్గంబునఁ బోవుట.)

ప్రద్యు.--ఉ॥ మారుని తేజిగారవము రూన్వెడుమాటలనీటుజూపుచు౯
వారిజనేత్ర యెవ్వతి యొనర్చెడునీమెయిబోట్లపైనేఁదా
గూరిమిఁబ్రాలుచున్ స్మయలుగుల్కుచుపై సిరిజిల్కుచున్నలా
గోరికలూరఁగాంచెదనికుంజమునందిటుడాఁగిసుందరీ.

(అనుచు నికుంజమునందాఁగుట.)

సీత:—తరుణీ! ఈతరునికరాంధకారంబు నీకురులకాంతిచే దట్టంబయ్యె. మార్గంబు గానరాదు.

సుభ:—చిలుకవ్వునవ్వ చెలీ నీవుగుడ్డివి. మార్గంబు నేఁజూపెదను.

(అనుచు చెలికేలంతఁగొని మఱియొక దిక్కునకుంబోవుట.)

ప్రద్యు:--(స్వగతము) ఆ॥వె॥ గాలిసోకికొనుగడగడవడఁకఁగా
చైనగిరులభరము బాధవెట్ట
నడవలేకయోటునాతిపైఁగేలూత
గొనుచువచ్చుహెుయలుగనఁగవలదె.

కం॥ తరునికరంబులనిరులను
తరుణీనీకురులకాంతిదట్టము సేసె౯
దెరవెట్టెమొయను చెలిఁగని
తరళేక్షణనగిరె నిరులుదరలెదరముస౯,

ఆచంద్రముఖీ లీలావిలోకన చంద్రికలివటికిం బ్రసరించె. నేనిచటనుండఁజనదు. వేఱొకతరుమూలంబునఁడాఁగెద.

(అనుచు వేఱొకతావునకుంబోవుట)

సుఖ:—[ప్రద్యుమ్నునిబోడగాంచి సంభ్రమించి] చెలీ. మనచారులోచన వచనంబులు హేళిలొనర్చితిమి. ఎంతమంతొనర్చితిమే! ఆవలరాజు తనవాలమ్ములీలన నుంచఁగాళోలు విటవచ్చి గాఢముగా సంచరించెదు.

సీత:—సుఖమంజరీ! చారులోచన చారుతరవాక్చాతుర్యంబు నీచిత్తంబునహత్తి నీకది కలవరింతగానున్నది. లేకున్న ముక్కంటినుదుటికంటి మంటచే నీఱయి నీటె ఱినమారుఁడు శరీరధారియగు టెటు?

సుఖ:—కం॥ మూసుదాక్షాయణికై తప
ముసుఁగొనివనమందునున్న ముక్కంటినిమా
ర్కొని చనినమారుఁడీవన
మునమరలజనించెనోటుముదితతపమునన్.

చెలీ! అటుగాదేని ఓ దేహుండు సదేహుండై నాకెటులగుపడు?

సీత.—కం॥ అటులయినసట్టిమారుని
చటులతపముఁజేసి కనినసతిరతియొగదా
యిటులేదేయారతి! యో
కుటిలాలకరతివినీవె. గూడుమ; మరునిన్.

సుఖ.—సీత! నామాటనీకు హాస్యంబుగా నేల. నిజముగానొక నవమన్మథుని నేఁగంటి. వృక్షమూలంబునకుంబోయి యదృశ్యుండయ్యెను. ఆకందర్ప సౌందర్యదర్పం బు నాకంటికిఁగట్టినట్టున్నది. నామనంబే మోహమొకటియయ్యెను.

సీత:—కం॥ భయమందినతావునకున్
నయమునఁగొనిపోయి దిశలునాల్గునుజూపన్
భయమూఱను బాలులకును
రయమున నేనటులొనర్తు రమ్మాయనకున్.

సుఖమంజరీ! నీ మనంబునకు వికారంబు గలిగించిన పురుషుండెవడో నాకింకాభ్రమా. వేగమ్మెరమ్మా ఆచటికినోపెదను. వట్టికలవరింతయైన నామాటనీవు నమ్మవు.

సుఖ:— చేరువ నాతని సమూలంబుదరికి నన్నుఁ బిలిచికొనిపొమ్ము. ఆ నవమదనుని జూప కుదదము.

సీత:— మంచిది సుఖమంజరీ! ఈ దిక్కునుండిపోదము.

(అని చనఁబోవుట.)

ప్రద్యు:—(స్వగతము) ఈ సౌందర్యాంగి త్రినేత్రయగు మత్తకాశిని చిత్తజాని నరయుచున్నది. చేటులంటని నన్నుబోఁడియిది యని యీ బోటిముఖకమలంబు సూచించె. ఈ యరవిందానన హృదయారవిందంబట్టిది యయ్యని దీనిమాటలు దృఢపఱిచె. ఈ కనకాంగి నన్నుంగనిన, లజ్జచే పెడముకలుపికి మరలును గాన నేఁ గానకుండ వేఱొకతావున దాఁగియుండెద.

(అనుచు వేఱొకతావునకు మెల్లనఁబోవుట.)

*కమలమంజరి.

* 14-వ ఛందంబునఁబుట్టిన 5419-వ వృత్తము. రజరరవగణములు 8 యతి. కమల (మంజరి నామము.)

సుఖ.— ఇంతి వానిఁ గంటివే యెంత రూపవంతుఁడే

సీత,— కాంత వింత వాని నేఁ గంటి నమ్మ యిచ్చటన్

సుఖ— వింత వాని పేరు నే విన్నఁ జాలు దెల్పవే

సీత.— కంతుఁడో జయంతుఁడో గాక యా వసంతుఁడో.

సుఖ:— చెలీ! ఈ యపూర్వయౌవ్వనోల్లాసుఁడగు పురుషుం డెవఁడుండును.

సీత:— నెచ్చెలీ! వీఁడు ప్రద్యుమ్నుండని నాకుం దోఁచెను.

సుఖ:— (సిగ్గున) చెలీ చిన్నతనమునుండి నావద్ద వర్ణించుచుండిన జయపురినాథుండగు ప్రద్యుమ్నుఁడా?

సీత:— సుఖమంజరీ! నేనొకయర్థంబునఁ బలికితి నీవొకయర్థంబున నన్వయించితివి. నీ యర్థంబే నిజమయిన నేమి సేయఁదలంచితివి?

(సుఖమంజరి లజ్జచే నూరకుండును.)

చెలీ! నీవాడకున్న నేమి. నీమనంబు దెలిసె. నీనేత్రద్వయమ్మె యెంకైన నేమి? రూపసంపనచే నలరుచుండెడు పురుషుండు. ఇట్టి పురుషులున్న యెడల నేకాంతప్రదేశంబుల జూచినులుంచిన మాటదప్పును.

కం॥ సరిగాదు పురుషులున్నెడ
పరమాన్యలు కన్యలుంట; పచ్చుసునింబల్
పురుషులు గంటకతుల్యులు
ధరఁ దరుణులనంటిఁబోలి తనరెదరుగనక్.

సఖీ! మనమిచట నుండఁజనదు. చాయలోచన గాదియుండును. పోదము.

(సుఖమంజరి యూరకుండును.)

చెలీ! మాటలాడక నిలిచితి వేల?

సుఖ:—సీతా! ఈజారులు బాగాయున్నవిగదవే.

సీత:—చెలీ! నీకీతులా బాగున్నవిగాని జారుడెవ్వటనే.

సుఖ:—సఖీ! క్షమింపుము. మాపులమనదిమంచి జాగులంటిని.

సీత:—కం॥ అనురాగంబగు వస్తువు
మనమున రూపంబుదాల్చి మతిరెద్దానిం
గననియ్యదు; గనినన్నిజ
మును దెలియఁగ నీయదహాహా మునితరోషినవే.

కావున నీవొకటిగన్న నేనొకటిగా నగుపడును.

సుఖ:—చాలు - చాలు ఈ యర్థములేని మాటలేల యాడెదవు.

సీత:—చెలీ! నామాటలు సార్థకములుగానున్నవి. మంచిది నైళంబె వెళ్ళుదము రమ్ము.

సుఖ:—(మంచిది పోదమనుచు నింతకదూరంబు వెళ్లనబోయి నిలుచును.)

సీత:—సఖీ! నిలిచితివి ఏల? ఏమికంటివి?

సుఖ:—ఏమియును లేదు. పాదములకుందీవదవిలెఁ; విడవకున్నది.

సీత.—(స్వగతము) (ఆ సుందరునిపైని మోహంపుఁదీవచివిరి. దీనిం బాధింపకున్నది
కాఁబోలు) సఖీ వెల్లిన యీమార్గమ్మునరమ్ము.

(అనుచు నిష్క్రమించుట.)

సంజ:—నేననుకొనినరీతిని వీరిరువురికి పటుతరముగఁ బరస్పరానురాగంబు గలిగించుకొనిరి.
చూడముచ్చటగానుండెను.

గీ॥ అని; మిషము లేక, యరుల చేనిష్ఠగువాని
కనిమిషత్వంబు స్వర్గమందమరు టెపు
యనియ నెడుమాట యే లేక యనిమిషత్వ
మనుభవించిరి యిరుపురీయవనియందు.

వీరియనిమిషత్వము శాశ్వతముగాక నిమిషస్థితము రయ్యె. అపరమాన్యస్తాదర
చిత్తము రాజవరునింజూచి వరునిగాకంటి పావివియోగంబు సైపనటుల విచారము
జెంది ముందడుగిడలేని దానింబలె వెనకె. అట్టి నా చెలికాపడిగని దానివియోగంబునకు
నెంతయు డలునో? నేనిపుడెద్దియుం జూడని దానిం బోలె నా చిక్కునుండి దానిం జేరి శీఘ్రము
ముగఁ బరికింపవలెదికోనిపోయెద. [అనుచు వేఁగోక దిక్కునకుఁ బోవుట.]

ప్రద్యు.—

ఉ॥ ఈరసుఁడా తెమారుఁడనియింపులుగుల్కుచు నుండ యాననశ్రీం
గారముమీఱఁ గాఁగని సుఖంబును గంటి నిధన్యుఁడైతి నే
ధారుణి నెంచ నమ్మితిని దైవమయంత నె, యింతిఁ బాపితే!
పారసగంధి లేని యెడ సైపఁగ శక్యమె జీవమీభువిన్,

కం॥ వనితామణిఁ బొందని సిడి
వన మేఁగ నవశ మెగనిన వనజాస్త్రుఁడుదాఁ
దనయంత వానిఁ జేయఁడె
సునిశితకుసుమ దాస్త్ర మేసి సొంపఱ నన్నున్,

హా. హా. ఆ భువనైకసుందరి లేని నాబ్రదుకు వ్యర్థముకాలంబు.

[అనుచు చింతించుచుండుట.]

సంజయుఁడు వచ్చుట.

సంజ:—సఖా! ప్రయాణంబుపైఁ దలంపుమాని యీ యుపవనంబునందిటు లేల ఖిన్నుఁడై నిలిచితి?

అనుబంధము 4.

ప్రద్యు:—సంజయా! నీవు వచ్చితివే? సఖా! ప్రయాణం బెచటికి?

సంజ:—మానపురికి. మఱచితివా? ఇది మనపురి యనుకొంటివా?

ప్రద్యు:—హా! [అనియూర్పు విడుచుచు] సంజయా. నిజము. ప్రయాణంబు మఱచితి. ఆలస్యంబయ్యెను. త్వరలో బోదము రమ్ము.

[అనుచు నిష్క్రమించుట.]

సుఖమంజరి - సీత - చారులోచన వనము సంధించుట.

సీత:—చారులోచనా! క్షమింపుము. ఇందుకే యాలస్యంబయ్యెను.

చారు:—సీతా! మనచెలి సుఖమంజరి ముఖబింబంబేల కళదీఱి నగవడెడు. కారణంబేమి?

సుఖ:—నాముఖబింబమున నే కళంకము లేదు. తెలియని మాటలాడకు.

చారు:—అకళంక చంద్రముఖివి యగు నీముఖమునందు కళంకముగలిగిన కారణంబు తెలియకగను నేడానినడిగితి. దీనికిఁ గోపంబేల?

సీత:—చారులోచనా! నీచాతుర్యములికఁజాలు పోదము రమ్ము.

చారు:—సీతా! మనయుపవనంబున జయపురిరాజు ప్రద్యుమ్నుఁడున్నవాఁడట కంటివే?

[సుఖమంజరి యబ్బురపడి నిలుచును.]

సీత:—చారులోచనా! ఏమి? జయపురిరాజా? ప్రద్యుమ్నుఁడా? మనయుపవనంబునకా? వచ్చినవాఁడా? ఎవ్వఁడు? ఎచ్చటయున్నవాఁడు! నీవు చూచితివా? ఎవరు తెలిపిరి?

చారు:—వానిపేరు విన్నమాత్రన సంభ్రమపడి యెన్నిప్రశ్నలడిగితివే? మంచిది తెలిపెదను వినుము.

సీ॥ జయపురీశుఁడుపథికుఁడై చలువఁగోరి
యుపవనముఁదూఱెఁగంటి వేయువిధయనుచు
సఖిరో; సంజయుఁడిచె వానిసఖుఁడుపల్కె
జాడలేదననీజాడ వాఁడువోరె.

సీత:---సుఖమంజరీ! అటులయిన మనమిచట నుండఁజనదు. శైత్యము మండిపఙ్ల్లల
కుఁ బోవుదమురమ్ము.

అనుబంధము 5.

(అనుచు సుఖమంజరినిఁవిలిచికొని చెలులువోవుట.]

నిష్క్రమము.

తృతీయరంగము.

ఉదయపురి.

దురాగ్రహుఁడు. సుమతి. ప్రతాపుఁడు.

సుమ:---మొన్నటిదినంబున మనదురాగ్రహమహారాజు సేసినయజ్ఞంబునందు భూసురు
లెల్ల దనివినొంది మనరాజానంతటిత్యాగి భూలోకంబునందెవఁడు లేడని కొని
యాడిరి. ఇదిగదాకీర్తి.

ప్రతా:---భూసురులు, దోఁచి, తిని, ధనంబుఁగొని కొనియాడిరి. రాజుకింది యధికా
రులందరు వానియాగ్రహంబునకు నైపక తిట్టిశపించిరి. ఈరాజుశరీరమంతయు
నాగ్రహావిగ్రహమేయని పలుకుందురు. వీనికినాగ్రహముముందుమాటవెనుక.
ఇట్టివాని యాగత్యాగంబు లెట్టుఫలించు. కిందియధికారులకు నుల్లాసంబేమా
త్రము లేదుగదా.

సుమ:---నిజము. ఈమాసఁణము వీనిరొందఁ దలంచిచూచినను లేదు. వీనియెదుటనిలిచి మా
టలాడ నాబోటివానికి శక్తిలిగలిగెదు.

ప్రతా:---తాఁజేయుయజ్ఞంబునకు ధనంబుఁబంపకను, బిలిపించినను రాకను నిలిచిన
జయపురీశుఁడగు ప్రద్యుమ్నునిపై మొన్నటిదినంబు వూనినయాగ్రహంబుఁ

జూచినజనులు మనరాజును గోపంబునఁ బ్రళయకాలరుద్రుండని యెంచిరి. బహు కాలమునుండి నమ్మకముగఁ బనిసేయుచుండిన యధికారు లనేకులు రాజ్యంబు విడిచిపోయిరి. ఏమిసేయునగు.

సుమ:---ప్రతాపా! రాజువద్దు కాలంబాయెను. చాలిక నూరకుందము.

దురాగ్రహుని ప్రవేశము.

దురాగ్రహుఁడు చింతచేయుచుండుట.

అనుబంధము 6.

సుమ:---మహాప్రభూ! నన్ను మన్నింతురని యెంచి యొకప్రశ్న జేయఁగోరెద.

దురా:---మంత్రీ. అదియేమి?

సుమతి:—మహాప్రభూ.

గీ॥ ఎలమిమీరు రాజ్యమేలునప్పుడు గాని
యరులకెదిరిపోరునపుడు గాని
యిట్టిఖిన్నభావ మెప్పుడు నేఁగానఁ
గారణంబదేమిగలిగె నిపుడు.

దురా॥ కం॥ హితమతి; తెలిపెదఁ జింతకుఁ
గతముమ త్ప్రియసుతగా దుగా ముల నా
సుతకు వివాహము సేయఁగ
మతిఁగోరితి; లేని చింత మనమున దూఱెన్.

ప్రతా:---మహాప్రభూ: ఇదియేమి యచ్చెరువు

కం॥ తనయా వివాహమని నన్
మనమున నుల్లాసపడక, మానితచరితా
ధనహీనుల భంగిని యిటు
జనునే చింతింప! నగరె జను లిది వినినన్.

దురా:--- సుమతీ-ప్రతాప;నివారింపనశక్యంబు లేని సుచింత పాపండగును
నా; భువిలో నా కీబిడ్డనుగన్న నా నిజస్త్రీయు వ్యర్థంబు చింతించెను.

ఉ॥ ఆదట ప్రోచి పెంచియఖిలాధులనుండి తొలఁగఁజేసిమ
ర్యాదలు విద్యలున్గఱపి యౌవనమందిన, మందిరంబునన్
బైదలియుండఁబోలదని బోయుదురక్కట కన్నబిడ్డలన్
లేదుగ దా సుఖంబుభువి లేములుగల్గినకన్న వారికిన్.

ఉ॥ పుట్టినబిడ్డలే చెతలువొందక మోదములందిగ్రక్కునన్
బుట్టినయిల్లువోవదలి పొందొనగూడనిజ ర్తృదండనల్
చెట్టగున త్తవంశనలు సేయుఅవంతలఁగుందియక్కటా
దిట్టుదు రెల్లకాలములకీనతఁదోవఁగఁదల్లిదండ్రులన్.

కావున సుమతీ గారానుసఁబెంచిన బిడ్డను బాయుటో దుఃఖము బిడ్డనుండ దగినవరునింగానమియొక దుఃఖము. ఇట్టిదుఃఖములు కనిపెంచినతలిదండ్రులను బాధింపవా?

సుమతి:—మహాప్రభూ.

కం॥ ఘనతరదుఃఖంబులకును
మనముగదా కారణంబు;మనము మనములోఁ
గొనక నుమనమేలోఁగిన
జనపతి పినులేని చింతజనియించుమదిన్.

దురా:— మంత్రీ! నీవేదాంతములు చాలునిఁక. నాముద్దులబిడను బాయుట నాకు దుఃఖంబుగదా? ఆసుందరికిందగినవరుఁడు దొరకమియంతకంటెను దుఃఖతరంబుగదా? ఈదుఃఖమునకు నేనెటు కారణంబగుదు?

సుమ:—మహాప్రభూ! సేవకుని పలుకు క్షమింపవలెను. ఆరయక నే, వరుఁ దొరకఁడా? అరసి, శుభలక్షణవరునింగని, కన్యనిచ్చి, యావధూవరులను ఖవించు సుఖగుంజూచి తలిదండ్రులుముదముందుట లోకవిదితంబు. అట్లు సేయక, తరుణికిఁదగినవరుఁడు లేడని సిద్ధాంతించి చింతించుటతగదు.

దురా:—మంత్రీ! అటులయిన నే నిర్ధారించినది తప్పనియెంచెదవా? చాలు. నీపలు
కులు. నాతనయుఁ డుదగ్రపరాక్రమశౌర్యశాలిగాఁ డనఁజాలుదువే?

సుమ॥ కం॥ భూపాలుల గుణగణముల
నేపారఁగ నొకటి నొకటి నేర్పడఁ బోల్పన్
త్మాపాలయ గును గాకిటు
కోపించిన గార్యమగునొకో హితచరితా.

భూపాలా! రాజవరులం బేర్కొని గుణాగుణములను గణించి వర్ణనిర్ధారంబు సేయ
వలెనని నే విన్నవించికొనియెద.

ప్రతా:—మహాప్రభూ! మన్నించిన నే నొకటి విన్నవించెద.

దురా:—ప్రతాపా! అదేమి?

ప్రతా॥ కం॥ అన్నన్నా! యనుహూపము
క్రొన్నన విలు కానికన్నఁ గోట్యధికంబై
యున్న భుజవీర్యగుణసం
పన్నమహైబాన్నతపదుండు ప్రద్యుమ్నుఁ డిలన్.

ప్రభూ! వానికి మీ తనయుని చ్చిన శ్లాఘ్యంబై యుండునని విన్నవించెద.

దురా:—(కోపమున నాడుగర చుచుఁ బాదంబు చే భూతలంబును దన్ని) ఓరీ- దుష్టాత్మా!
ఆచండాలుని నామంబు భయంబు దక్కి నారొముదుటఁ జేర్కొనియెదవా! ఆదు
ర్గర్వినా కుంజామాతయగుటకు సర్హుఁడా?

శా॥ ఆచండాలుని గొప్పవానిగ భళీయానంచు నా మ్రోలసం
కోచంబించుక లేక భట్టు పగిది న్గాయ న్మెడల్వెట్టితే
నీ పందంబతి చిత్రమీవు గన నా నీచున్నటుం జేసియా
నా చెంతన్పడవేయు వాఁడగను మానాధీరశూరత్వముల్.

సుమతీ! ఆవిజయపురి నేలు నిచండాలుని బట్టి తెచ్చునంతవఱకు నాకు సుఖంబుగా
నిద్రరాదు. వాఁడు మనచేఁ జిక్కునంతవఱకు వానియాకారంబుఁ బోలు నొకప్రతిమ నా

మందిర ద్వారంబున నానీచభటుండుంబలెనుండనిమ్ము. రేపటిదినమ్మున నేనటుగావింపవ యునుసుమ్మా: హెచ్చరిక: తప్పవలదు.

సుమ:—మహాప్రభూ! ప్రతిమనుండిన ప్రద్యుమ్నుండెటు నీచభటుండగు?

సురా:-—సుమతీ! నీ యుక్తిక ప్రసంగంబులు చాలు. నాయానతి మారుమాటాడక సేయుము. ఇదిగాక నా సంవనస్వయంవరవృత్తాని సకలదేశాధిపతులకు లేఖలంబంపుము. మఱి పరమసుమ్మా. అనీచునకుఁబంపవలదు. అదుదోస్మృత్తుని పేరునావినులఁబడి నంతనుండి నా దేహంబు మండుచున్నది. నేనిచటనుండఁజాల. పోయెద. నా యాజ్ఞ మఱవకుము.

అ ను బ ం ధ ము 7.

[అనుచుదిగ్గున వెళ్ళిపోవుట.]

సుమ:---ప్రతాపా! కంటివే నవరాజుకోపంబు?

ప్రతా.---నిజము. ప్రజలపాలిటి ప్రాణాపాయంబుగనున్నది.

సుమ.---ప్రస్తుతము నా పాలిటి ప్రాణాపాయంబయ్యె.

ప్రతా.---అదియేల?

సుమ.---వాని సూగ్రహాగ్రహంబు పొంది చాకనోరాడక, స్వయంవరమ్మునకు దినమెయ్యదియును ముఖ్యాంశమేయుకుగమంచితి. ఇప్పుడు నోయుపలకరించిన మండిపడు.

ప్రతా.---అంతయేల? నీకుందోఁచిన నొక్కదినంబు నిర్ధారింపుము. పట్టుపట్టిననమాటసాధింపవలెనను మూర్ఖతందప్ప మనరాజునకు వివేకమెచ్చటిది?

సుమ.---అటులంజేసెదనైశమ్మున వెళ్ళి ప్రద్యుమ్ని నియాశ్చ తిరోయొకటి దారుణ చేజిక్కించెద.

[నిష్క్రమణము.]

చతుర్థరంగము.

హిరణ్యం - బ్రహ్మయ్య.

హిర:—ఏమోయి బ్రహ్మయ్యా! ఎదుటపడినను నన్నుజూచి జూడకపోయెదవు?

బ్రహ్మ:—సీవా! హిరణ్యం. ముఖ్యమగుపనిమీద పోవుచు నిన్నుజూడలేదు.

హిర:—అంతముఖ్యమయినపని యేమోయియది?

బ్రహ్మ:—మనరాజునకు బొమ్మగావలయునట. తెలుసునుగదా నీకు మనరాజు కోపంబు.

హిర:—తెలుసును. ఆకోపముం దాళలేకకదా జనులు పురివిడిచి పోసమకట్టిరి. బ్రహ్మయ్యా! ఈ యాకారముగల రాజవరుని నేనెచటనో గనినట్లున్నది. ఎవఁడీరాజు?

బ్రహ్మ:—జయపురిరాజగు ప్రద్యుమ్నుఁడుగదా?

హిర:—నిజము! అటులనేయున్నది. ఈబొమ్మ, మనరాజునకేల?

బ్రహ్మ:—ఈ బొమ్మను దనయింటివాకిట నుంచిన, జనులు వీనిన్నవరాజునకు భటుండని యెంచుదురట.

హిర:—బాగాయున్నది. చేతకానివారు, దమరుంగానివారిని యవమానపఱచు నుపాయుంగొని బాగాయున్నది. ఎవరివిచ్చి వారికానందము.

బ్రహ్మ:—ఆ యుపాయంబేమోగాని యీ నిగ్రహంబు సేసినందునను నాకేయుపాయంబు గలుగునోయని భయముద్యోగము. బుద్ధిశాలిరైయుండుట సైతమొక నయముం దెలుసుకొనుడు.

హిర:—బుద్ధిశాలికిఁగలుగు నపాయమేమి?

బ్రహ్మ:—రాజసభలోఁ, గానివారినుండి కలుగు నవమర్యాద.

హిర:—కొన్ని సమయంబులలో నట్టియవమర్యాదయే, యభివృద్ధికిఁగారణంబగు. ఆకీర్తిఁ దవ్వులువట్టువారు లేకున్న ప్రపంచంబులో నిజనులు పశువులభంగి జడులై యుండిపోయిందురుగదా?

బ్రహ్మ:---నిజము. నిజము. నేంబోవలయు పోయెద.

హీర:—నిలు. నిలు. నిలు. ఈబొమ్మ కుడికాలెడమకాలికంటెఁ గొంచెము గొట్టంకంబు హెచ్చైనట్టగుపడెను, పరీక్షింపుము.

బ్రహ్మ:—(కోపమున) నీకేమి తెలుసునురా? యోగ్యతలేనిమాటలాడెదవు. నీవా! నను దప్పుపట్టువాఁడవు?

హీర:—ఓహో హో యి! అటులకోపపడియెదరు? తప్పుఁబట్టను యోగ్యతగావలయునా? చాలు చాలు. నీతోమాటలేల నేఁబోయెద.

(అనుచు నిష్క్రమించుట.)

బ్రహ్మ:—(స్వగతము) ఇంతటివాఁడు ననుదప్పుపట్టెఁగదా? చూతము (అనుచు దారంబుఁగొని విగ్రహంబు గొలిచి చూచుట.) వాఁడు దప్పనినది నిజమయ్యెఁగదా! ప్రపంచంబున నే నే నేర్పరియనుగర్వమెంతచెట్ట, (అనుచు విగ్రహమును సవరించి తీసుకొనిపోవుట.)

(నిష్క్రమణము.)

పంచమరంగము

సుఖమంజరి.

అనుబంధము 8.

సుఖ:—(స్వగతము) హా! ప్రద్యుమ్నా. నాప్రాణనాథా. నాటిదినంబున ననుఁబొందిన లజ్జ నన్నెంతటి విచారసాగరంబునం ద్రోసెను. నిను నెల్లకాలంబుఁ జూచి సంతసమందని నా చూపులుండి ఫలమేమి.

మ॥ కనులున్నన్ఫలమేమి? సుందరుని యాకారంబుగన్నారఁగాఁ
గని; వాఁడున్నన, సమ్ముదంబుఁగని; భాగ్యంబున్గనుంగొంటినం
చని; వద్దంజని; సిగ్గువుని; కరుణాపాంగంబునన్వానియా
ననమున్గన్గొనలేని, లేనులకరో; నానాథప్రాణప్రియా.

(అనుచుఁ జింతించి.)

చం॥ కనులరమోడ్చినంతటనె, కానఁగనయ్యెడుఁగాంతుఁ డెల్లెడన్
కనుఁగవమూసినంతటనె, కాంతరో! నిష్మిటులంచు నాడెడిన్
కనుఁగవవిప్పినంతటనె, కానఁగఁబోయెడు మాయ కాదయో
తనువెటువాల్చుదాననిఁకఁ దాళఁగలానె విలంబముల్ప్రభున్.

వాఁడు లేని నాజీవనము వ్యర్థము. వ్యర్థము.

కం॥ ఆనాఁడాయుపవనమున
నానవవిలుకానిఁగనుచు నరుచుమనమ్మున్
దానము సేసితిఁ గానన్
నానాథునివానిగానునమ్మితిమదిలోన్.

మనోభవుండా నాఁడాయుపవనంబున నా మానసకన్యా మానినీప్రియునకు నిచ్చి, పెండ్లిసేసె. నది తెలియక, నాతండ్రియిపుడు నాకుస్వయంవరంబని ప్రకటించెడు. ప్రద్యుమ్నుఁడు నాకుఁబర దైవంబుగనుండఁ బరపురుషుల నేనెటు సేరఁజాలెద.

కం॥ పరదైవము నాకతఁడని
పరికింపఁగనౌనుగాని పాడిచెడిమతిన్
బరపురుషుల నేఁగనఁగాఁ
దరమగునే! యదియు ధరణిధర్మంబగునే?

ఈ విషయంబున నాతండ్రియాన నేమీరిన దాననగుదు. కానిమ్ము. ఇందునఁ బాపంబేదియుఁ నున్న నది రానిమ్ము. నాసంకల్పంబునకుం భంగంబుఁ గానోపు.

కం॥ హరిహరవిరించిపరులా
పరునను సేవలదటంచు వాకొనినను నే
హరిహరవిరించులానన్
ధరణిన్నా పతిగ వానిఁదలఁచిమని యెదన్.

ఇదియే నాసంకల్పంబు. దీనికిఁ జ్యోతిష్కులుఁగనటుల దైవంబు రక్షించుఁ గాక. ఈ రేయే కాంతమందిరంబుననుండి ప్రొద్దుపుచ్చితి. నాచెలికత్తెలు వచ్చియుందురు. పోయెద.

[నిష్క్రమణము.]

శ్రీ

సుఖమంజరి నాటకము.

ద్వితీయాంకము - ప్రథమరంగము.

మాళవపురి.

విషయసేనుఁడు - సాయన్న - మాయన్న.

మాయ:—సాయన్నా! నిరక్షరకుక్షులమైనను పండితపూజ్యులమైతిమి. సర్వాధికారంబు వహించితిమి. కంటివే.

సాయ:—నిజము. రాజున్నయుండువఱకు నాకేమి వెలితికాదు.

మాయ:—ముఖస్తుతిమనను మఱవకుండునంతవఱకు రాజగౌరవంబు మనపైఁగొఱత వడదు.

సాయ:—లేనిగుణము లారోపించి భట్టుభంగిఁగొనియాడుట కష్టముగదా?

మాయ:—కష్టమేమి? అదియొక కావ్యాలంకారము.

సాయ:—అదియే యలంకారము?

మాయ:—అదియొకవిధమయిన స్తుతినింద.

సాయ:—బాగాయున్నది. వింటివే మనరాజునకు సుదయపురి రాజనందనపై వలపు పుట్టినది.

మాయ:—అదియెటులఁ దెలిసికొంటివి.

సాయ:—ఈదినంబున నే స్వయంవరలేఖవచ్చెను. దానింజూచినంతటినుండి వాఁడుచింతాక్రాంతుఁడై యున్నవాఁడు. ఆలేఖ రహస్యంబుగా నేఁజూచితి.

మాయ:—అటులయిన ధనముసంపాదించికొనుటకు మనకొక దారిదొరకెను.

సాయ:—అదియెటుల.

మాయ:—నీఁడు దుర్గుణంబులపుట్ట. విషయానురక్తుఁడు ముఖస్తుతి మెండుగాఁగావలయు. కుమార్గుఁడైనను సుగుణశీలుని కొనియాడిన మనకు ధనంబిచ్చు.

సాయ:—వీనికిఁ బరాక్రమంబు లేకున్నను గపటంబున రాజ్యంబులుసంపాదించు. అం

దంబు లేకున్నను ధనంబుచే సుందరుల మెచ్చు. ముఖస్తుతికి మెచ్చు. అట్టివానిం బొగడి మనమీ రాజసభలోఁ బూజ్యులమై సర్వాధికారంబు వహించితిమి.

మాయ:---ఊరకయుండుము. రాజువచ్చు సమయంబైనది.

[విషయసేనుని ప్రవేశము.]

(విషయసేనుఁడు సింహాసనముపైఁ జింతించుచు గూర్చుండుట.)

అ ను బం ధ ము 9.

[సాయన మాయన పరస్పర ముఖావలోకనము సేసికొని కన్నుఁగీటికొనుట]

మాయ:-సీ. నిండుచందురు మోము, నిరసించు మీ ముఖ
విలసనం బదియేమొ పేద కాంతి!

సాయ.—వికసితాంబుజముల నెకసక్కె మాడెడు
కనుఁగవఁ గననేమొ కలఁకఁబాఱె!

మాయ.—కాయజు సమమైన కమనీయ కాయంబు
గందువాఱెడి నేమి కారణంబొ?

సాయ.—నిట్టూర్పు వేడిమి నిగిడి పచ్చ తాళను
భాతి మంచెడి నేమి రీతి యిది యొ;

మాయ.--గీ. మొగముఁ జూడ నొక్క మగువ కై మనమున
వనరుచుండు రీతి వ్యక్తమయ్యె

సాయ.— నిజముఁ దెలియరాదు నీవిఁకఁ దాపక
తెలుపరాదె గతము తీవ్రముగను.

విషయ:--(ఏమియు పలుకక యూరకుండును)

మాయ:--సాయనా! ఒకమనవలిక్రైమన రాజు వెతలెంచెడిననునది నుచ్చెరువుగానున్న ది. వీరిరూపముఁ గని, కరఁగక యుండఁగామినుల హృదయము వజ్రమునం జేయఁబడినదా?

సాయ:--కం. మదనుని యందముఁ గాదని

గదరించు శరీర కాంతి కలిగి ముదితకై

మది వగచునె! వలెనన్నం

మదవతు లెదురిచ్చి కలయ మరులుం గొనరే.

మాయ:-నిజమా. అంతటి రూపవంతులేవీరు. అయినను వీరు గోరిన నరోరుహానన యెవరయినది తెలియంగుట యవశ్యకము గదా. మహాప్రభూ. ఆపారిజాతీ యెవరయినది తెలపంగూడదా.

సాయ:--చం. అడుగఁగ నేల, దాని మన మారసి కన్గొనలేమె మాయనా!

మాయ:-నుడియుడివోని జ్యోతిషమునుం గని, పల్కుట యొప్పు సాయనా

సాయ:--తడఁబడ నేల కంటి నది తప్పదు నా వచనంబు మాయనా!

మాయ:--మదంతుకి సేనుఁగంటి సుఖమంజరి యున్నది కాదె సాయనా.

సాయ:--నిజము. నిజము ఉభయులలబ్ధం బేకంబగున్. ఆదిశాస్త్రము- వేఱొకటియా?

విషయ:--మతివరులారా నాహృదయము మీ రెటు గంటిరి.

మాయ:--మహాప్రభూ! జ్యోతిశ్శాస్త్ర ప్రావీణ్యతచేఁ గంటిమి.

కం. వలెనన్న నేర్మి మెన్నుచు

జలధిన్గల బిందువులను, జలచరములనుక్

సాయ. దలవెండ్రుకలనుఁ జుక్కలఁ

గలవిన్ని దెల్పఁగలము; గారుణ్యనిధీ.

విషయ:-(సంభ్రమపడి సంతసమున)

చం. హితమతులార; మీగుణము లెన్నఁగజాలదె; మాటమాత్రలోఁ

జతనముగా హృదంతరము చాటుగ నిల్చినయంతి నామముక్

జతురతఁ బల్కితీరు; గడుసంతసమయ్యెడు గాన మీకుని

చ్చితిఁ జెటీ రెండుగామములఁ శ్శాని సౌఖ్యముగాంచియుండుడీ

అనుబంధము 10.

మాయ:--మహాప్రభూ! ఇత్రమునినైడియన్న మునీంద్ర. పట్టెదుదీవనుమీది. మరలనీయుపచారంబేల? మీకనుగ్రహంబున నిచ్చినయది మహాప్రసాదంబని గైకొనవలయు. గైకొనెదము.

సాయ:--మహాప్రభూ! అనుదతి పైనింతవలవంతరయేల?

విషయ:--మునివరులారా! అనుదతియతిసుందరియంట. ఎట్టివరులనునిరాకరించునంట. రాఁగలబృహస్పతివారంబున స్వయంవరంబఁట.

మాయ:--అటులయినమీకేయూవనితవరులఁట.

విషయ:--అదిరొటులు.

మాయ.--గీ. అడుగ నేలదానినదిలోకవిదితంబు

సాయ.-- అందగాని మెచ్చునవనివనిత

మాయ.-- సుందరుండుగాక సుతుచిరోదారుండు

గాన మెచ్చునిస్సుఁగాంత

సాయ.-- నిజము.

మాయ:--మహాప్రభూ! మానవులనేవలచుమానవతియాముగువయగ్యోనేని మిమువలచుననుటకు సందియంబు లేదు.

విషయ:- మునివరులారా! మీమధురార్భుతవాక్కుచే నామనసుప్పొంగె. స్వయంవరంబునకు మనమీదినమే ప్రయాణంబు గావలయు మీరునుసిద్ధపడుడి.

మాయ:--నిజము. శుభస్య శీఘ్రమను న్యాయంబున నైళంబె వెళ్ళవలయు.

విషయ:--అటులయిన నేఁబోయి సిద్ధము గానుండెద.

(అనుచునిష్క్రమించును)

సాయ:--మంచిమాటలతోఁ కెట్టిరెండుగ్రామములు సంపాదించితిమి గాని శాశ్వతముగా వానిననుభవింతుమను నిజముమనకు లేదయ్యె.

మాయ:--అదియేమి ?

సాయ:--ఆపనిని పెనిపరింపనుటకే సందియంబు లేదు. విస్మృతిచేఁ దనవలెనంతగాఁ బడిపు మెన్న
టునేయునో.

మాయ:--ఆమాటఁ పుడేల. వరింపనిచోఁ దానికింపఁగిన కారణం బారోపించి యుచ్ఛకంబులా
డుదను.

సాయ:--మనకిట్టిపనులు బహుదినంబులు మేలొనఁగవు. మంచిది మనము పోదము.

(నిష్క్రమణము.)

ద్వితీయరంగము

జయపురి రాజు ప్రద్యుమ్నుఁడు. సంజయుఁడు.

ప్రద్యుమ్నుఁడు (స్వగతము.)

ఉ. ఆదరణీయవస్తువుల నందఁగ శక్యముగాని వేళన
త్త్యాఁదరులౌచు మానిసెదనా కవహించి దలంచి యెంచినన్
న్మానుషరీతి నిద్రఁ గొనమున్కువ వస్తువులన్యనాఁగలన్
జాదరికల్మిఁ జోలెఁ జనుసున్నయు మేల్కొని చూచినంతటన్.

చం. వలచినయట్టి నా కెనువచ్చి మనోహర వాక్ప్రవృత్తిన్
వలచితి నిన్ను వైకొనుము నాథ యటంచని మ్రొక్కి వేఁడె నే
నలసతిఁ దాళఁజాల కెదనానఁగలాఁగి సమస్తసౌఖ్యముల్
దలఁచినలాగునందితిని, ధన్యుఁడనంచుఁ దలంచితిన్మదిన్.

హా! అట్టిసుఖదంబగు స్వప్నావస్థయే సర్వకాలంబులందుండిన నెంతహర్షంబు
గానుండెను.

కం॥ పెలకువ నేఁబడు దుఃఖము
వలదని నన్నాడించి వనితను గూర్చెన్

గలమొంతటియుపకారియో
కలకాలముమఱపడాని కారుణ్యంబుగ.

(సంజయుని ప్రవేశము.)

మిత్రమా! వచ్చితివే.

సంజ:—సఖా! నేవచ్చినవేమి రాకున్ననేమి.

ప్రద్యు:—మిత్రమా! ఏమి. అటుమాటలాడెదవు.

సంజ:—సఖా! ఇటీవల తమరీరోజు లేరుగానగుపడెదు.

చం. హితపరులాడుమాటలననింపుగవిందువు; వారికిన్వెసగ
జతురతఁజెల్పువాగమృతసారముఁగ్రోలనొసంగుదీవు; ప్ర
స్తుతమదియేమిగారణమొ, చూడఁగనొల్లవువారినేరి; నీ
స్థితిఁదెలియన్వశంబకో; కృశించుశరీరమదేల నెచ్చెలీ.

ప్రద్యు:—మిత్రమా! దేహంబుకృశింపనేల? రోగంబెద్దియును లేదు.

సంజ:—సఖా! కొన్నిరోగంబులు వెలియగుపడవుకావు.

ప్రద్యు:—మిత్రమా! వెలికి నగుపడని రోగంబదిరాట్టిది?

సంజ:—మనోజ... కాదు. కాదు. మనోరోగము.

ప్రద్యు:—మిత్రమా! మనోరోగంబునాకేల? దుష్టశత్రువునొకనిఁ దునిమిట్టించితి.

సంజ:—హితశత్రువును దెచ్చికొంటివి.

తే. గీ. వెలికినగుపడువైరిని వెతకిపట్టి
సంగరంబునఁజంపి యుప్పొంగితీవు
గానిహితవైరిగా మనమానియుండు
వానిఁదెచ్చితివిదియేమొగానివింత.

ప్రద్యు:—ఆహితశత్రు వెచ్చటయున్నవాఁడు.

సంజ:—నీమనంబున.

ప్రద్యు:— వాఁడెవడు.

సంజ:— మనోజుఁడు.

ప్రద్యు:---మిత్రమా! హేళనగొనుచుంటివా? మంచిది. బాగాయున్నది.

సంజ:---సఖా! నిజమాడిన నిష్ఠురమాయెను.

ప్రద్యు:---నిజమెచ్చటనున్నది.

సంజ:---ప్రపంచంబున నిజములేదా? అట్లైన నాపలుకు నిఘంటువులోనైన నుండును గదా.

ప్రద్యు:---మాటమాటకుఁ బరిహాసములేసెదవే! నీమాట కొంచెము నిజమెచ్చటనున్నదని యడిగితిని.

సంజ:---సఖా! తెలిపిపలుకుదునా తెలియకపలుకుదునా?

ప్రద్యు:---మిత్రమా! భయమేల?

సంజ:---అట్లయినఁ బలికెద. ఆనాఁడు నీవాయువతిని శ్రీనగరోపవనంబున చూచిన తఱి నేనొకపొదరింటిలో డాఁగియుంటిని.

ప్రద్యు:---ఉండవచ్చును. ప్రస్తుతపుమాటకది యెట్లుసంబంధించును?

సంజ:---సంబంధము గలుగుమాటలే నేనాడుచున్నాను.

ప్రద్యు:---సంబంధము గలుగుమా. చూచెద.

సంజ:---ఆకన్యయుండిన నిపుడే సంబంధము గలుగుచుంటిని.

ప్రద్యు:---ఏకన్య.

సంజ:---ఆ యుపవనంబున నీవు చూచిన రాజకన్య.

ప్రద్యు:---నేఁగన్యను జూచితినని నీవు నిజముగాఁ బలుకఁగలవా?

సంజ:---నీవాకన్యను జూచితివని నేన్యథముగాఁ బలుకఁజాలను గానియా చంద్రముఖి చంద్రికాహాసమును సుధను నీలోచనా నిమిషములంబు ద్రావుచుండెను మఱియు నీచిఱునగవను క్షీరవారిధిలో నానారీజాక్షి దృగంబు చకోరంబులాడుచుండెను. ఇంతలో లజ్జయను జాలరిని యాలావణ్య సీమలావణ్యార్ణవంబునఁజేరి యా

మీాలంబట్టంబూనె, నవికట్టీయక యుండుకపెనఁగలాడి సుదతీరమణీమణి దృగంబు చరంబులనిక్కెను. కొనిపోవుచుంటి యాతరుణీమణి కపోలకాంతిరేఖ క్ష్మం బలింపం జేసిన ముకురప్రతిబింబకారతింబోలె నపుడపుడు నీపైఁ బ్రసరించుచుండె. ఆవెలుగునంజేసి యాబాలరి తెక్కులికత్తెలై నీవోటి ధీవరుననుసరించిన మానసాంబుచరంబునై తము గొనిపోదు. దిగ్భ్రాంతి జెంది నిట్టూర్పులు పొరింపుచు నీవునిలిచితివి. ఇదినేఁజూచితి. ఇదినిజము. ఖండితము. ధృఢము. వాస్తవ్యము. సత్యము.

ప్రద్యు:---మిత్రమా! ఇంత దూరియుఁ జింతకుగారణంబు నన్నడిగితివేమి?

సంజ:---నీప్రాణసఖుండనైనయట్టి నిన్ని దినంబులు నీయుదంతంబు నాకుఁ దెలపకయుండెదవేల?

ప్రద్యు:---లజ్జచేఁ

సంజ:---లజ్జయేల?

ప్రద్యు:---నాబోటిధీరుని మనంబాకన్యారత్నంబు గొనిపోయె నేయుని!

సంజ:---నీవాకన్యామణి మనంబు గొనిపోయితివి! బదులుకు బదులయ్యెను.

ప్రద్యు:---మిత్రమా! ఆకన్యారత్నంబెవర్తై నది నీకుఁ దెల్పియున్నా?

సంజ:---ఆ రాజీవముఖి యానందపురి రాజనందన.

ప్రద్యు:---ఆకన్య సౌందర్యంబెంతకంటివో?

సంజ:---చక్కఁగాఁ బరికించ భీతిఁ జెందితి.

ప్రద్యు:---భీతికిం గారణంబేమి?

సంజ:---నీతిశాస్త్రవిధానము.

ప్రద్యు:---నీమాటల కర్థంబు లేదు?

సంజ:---అర్థములేని శబ్దమొకటియు లేదు.

ప్రద్యు:---సులభసాధ్యంబుగ దు.

సంజ:---నా రాజుగారిభార్యను జూడ భీతిఁ జెందితినంటిని.

ప్రద్యు:---నీరాజెవరు.

సంజ:---నీవు.

ప్రద్యు:---ఆ సుదతీమణి నాభార్యయెటులయ్యె.

సంజ:---మీ రుభయులందుఁ బరస్పరానురాగంబవారిగా నాకంటికి నగుపడెఁగాన నాకన్య నీభార్యయని తలచితి; తలచితిననేల; దృఢీకరించితి.

ప్రద్యు:---అన్యోన్యవీక్షణాంచిత సంగమ మాత్రనే యాకన్య నాభార్యయగునా? చాలు చాలు నీయిచ్చకంపుమాటలు.

సంజ:---నిజముగా నంతేవలదు నావచనంబు లిచ్చకంపుమాటలుగా నుండనిమ్ము.

ప్రద్యు:---మిత్రమా! వర్ణనకు మించియుండునటేనను తలంపుచే బ్రహ్మయా కన్యారత్నమును సృజించినాడని నేనెంచెద.

సంజ:---అందునసందియం బేమి? అటులనే పురుషులలో నిన్ను సృజించెను.

ప్రద్యు:---మిత్రమా! చాలు చాలు నావిషయంబున నీస్తుతిపరిహాసముల కెద్దియుఁ గొఱంత లేదు. ఆచమూరులోచన పేరు నీ వెఱుఁగుదువా?

సంజ:---రాజనందనుల పేర్లు వారిగుణరూపంబుల ననుసరించియుండునుగదా? ఏదీ నీ బుద్ధికుశలతఁ జూచెద. ఆ రాజముఖి పేరూహింపుము.

ప్రద్యు:---తానెఱుగనివారలనామంబు లూహింపనెటులను?

సంజ:---వశముగాకేమి? యూహింపయత్నింపుము. యత్నముసేయక సాఫల్యంబుగాదనుట పౌరుషంబుగాదు.

ప్రద్యు:---అటులయిన నూహించెద.

ఉ॥ కంజదళాయతాక్షి.

సంజ:---అదిగాదు.

ప్రద్యు॥ యదిగాదనఁ గాంచననాస.

సంజ:---కాదు.

ప్రద్యు॥ కాదనఁ మంజులవాణి.

సంజ:---కాదు.

ప్రద్యు॥ కాదనిన మత్తమతంగజయాన.

సంజ:---కాదు.

ప్రద్యు॥ కాదనక రంజితగాత్రి; రాజముఖ; రంభ; రతీసతి; రామ.

సంజ:—కాదు. కాదు. కాదు.

ప్రద్యు॥ కాదనక సంజయ తెల్పుమా యింకను సారసలోచననామ మెద్దియో.

సంజ:—(చిఱునవ్వునవ్వి) నీయూహకుమీఱు అను ఆ రాజముఖిపేరు సుఖమంజరి.

ప్రద్యు:—మిత్రమా! దానిరూపంబుంబలె దానిపేరునైన మతిమనోహరమైయున్నది. ఆనామము కేవల సంజ్ఞావాచకమేగాక నాయందుసార్థకనామంబెపుడు వడయునోయని నిరీక్షించుచున్నవాఁడ. మిత్రమా! అట్టితఱివచ్చునా?

సంజ:—సఖా! ఇందుకుయోచన యేలసేసెదవు? హితమతియగు మనపురోహితుని నా సతీమణితండ్రియగు దురాగ్రహునివద్దికింబంపినఁ గార్యంబెల్ల నీవుగోరినట్టు త్వరలో ఫలించును.

ప్రద్యు:---మిత్రమా! నాకు మఱియొకయోచన మనంబందోచెను. ఆ రాజు సేసిన యక్షంబునకుఁ బిలిపించినను నేఁబోనైతిని. వాఁడదితప్పుగాఁగొని నాపైవైరంబు సాధించునేమోయని భయమయ్యెడి.

సంజ:---మిత్రమా! ఏలయీశంకనీకిప్పుడు? ఆరాజేమియున్నట్టుండా? విట్టియవివార్యకమగు కారణంబుఁజేసి నీవచటనిలిచినది తెలియఁడా?

ప్రద్యు:---అటులయిన మనపురోహితుని నేఁడేబంపుదమురమ్ము.

సంజ:---మంచిది. ఇప్పుడేపోదము.

[నిష్క్రమము.]

తృతీయరంగము.

ఉదయపురిపట్టణము.

సీత - తార.

తార:---సీతా! నీవుసుమనసులంబలె సుఖనుండావలిదా?

సీత:---అనిరేమేమి? ఆలాగునఁబలికెదవు.

తార:---ఏమియులేదు. సుఖమంజరినిఁగాదియుండుపనియందు నిదుర, యాకలి, దప్పి
మూఁడును మాఱచిలిపనియుదిరిని.

సీత:---ఏమిసేయవలెనే వానినిదిధిది పోఁగొట్టెదవు.

తార:---సీతా! నాపైన కినుకఁగొంబుదవ్వు సేమో? రానిమ్ము. దానిచర్యలఁజూచువా
రికి నగుబాటుగానున్నది.

గీ. వానిఁదలఁచు టేమి వానియాకారంబు
వ్రాసిచూచు టేమివానికథలు
వినుచునుస్మరనుచు విపరీతచర్యలు
పూను టేమితగదు మానినులకు.

గీ. మరునిదూఱు టేమి, మలయమారుతమును
నిందసేయు టేమి, నీరజారిఁ
జెడుగులనుటయేమి, చిలుకకోయిలలను
నాడు టేమి, యేమియాగడమిది.

ఇట్టివిపరీతచర్యలు లోకంబులో నేనెచటఁగనియెఱుఁగ వినియెఱుఁగ.

చం. మనచెలిచిత్రములొవినమానినులందఱునవ్విపోరె, యొ
క్కనికిటుజీవమున్నవదలఁగామది నెంచుటఁగాంచనెంతనూ
తనవిధమమ్మ; యింతగనుదానుపరించిన వాఁడునఁతుఁడో
కనివినిలేనివింత మనకాంతకతంబునఁగల్గెనేఁడిలన్.

ఇది నగుబాటుగానున్నది.

సీత.—కం. మగువానగుబాటగునని
తగునేయాండంగఁగన్యతగుపురుషునికై
వగలూనుటచోద్యమె; యో
వగలాడీనరునికెంత వగచితొనీవున్,

పలుసునందునీళ్ళను వరుసవెక్కి యుంచుక వగచియుందువు.

తార:—నేనేమిచ్చిదానను గాను; మంచిదిలే నామాటేల వినకుందువు. మన రాజునకెంతసిచ్చి వచ్చెనే! వీఁడో వాఁడో ఎవ్వఁడో యొకఁడు మర్యాదగల రాజనందనుఁడు తనకు నల్లుఁడుగా నుండినఁ జాలును. కట్టికొని సంసారంబు సేయుఁ బిడ్డవలచిన మనకివ్వఁగూడదను మొరకుపట్టేల? వానింగట్టికొని తానేమి సంసారంబు సేయునా? పైగాదన పైఁ నుండుభారము సులభముగా వదలిపోవును గదా. ఏమిమూర్ఖతయిది?

మ. ఎడపైనున్న దిభూరిభారమకటా; యేరీతినీకన్యకు
స్సుకదుండౌ పతిఁ దెచ్చువాఁడనని యెంతో వంతఁ స్థిరించి, తా
మదిఁ జింతించుచునట్టన్నఁ; గన్యతనకున్ స్వాస్థ్యంబు వీఁడంచు నె
మ్మదిఁదా నేపతిఁగోరసంతసిలఁ కిమ్మాడిక్క స్థలంబొప్పునే.

వీనిమూర్ఖత మాన్పువారేరును లేరా?

సీత:—చెలీ! మూర్ఖునకేరు బోధింపనోపుదురు? సురదుఃఖంబుఁ జూడనోపక త్రిలోకపూతియగు మాతయెన్నెన్నో హితములు బోధింప నామూర్ఖుఁడు దనసుత మరణంబైనఁగన్నులఁ జూడనోపుదునుగాని యాప్రద్యుమ్నునిదారయగుటఁ జూడంజాలనని యనెనట. ఇంతకంటెను కఠినతరంబైనంగలదే?

తార:—చెలీ మనరాజు కఠినతమూర్ఖతయెటులయిననుండనీ; మనచెలివలచినంతటి సుందరుఁడేమేయాప్రద్యుమ్నుఁడు.

సీత:—చెలీ వాని సౌందర్యంబింతవఱకు వినిరియై ననైనుంగ వేమే- సూక్ష్మముగా చెలిపెదవినుము;

కం. చెలువా చిలువలజేనికి
వలనగు నేవాని చెలువు వర్ణింపఁగ, నా
యలరులవిలుకానికిమే
నలవడియుండినను సాటియనఁ జెల్లదహా;

తార:—అమ్మ చెల్లీ! అంతటిరూపవంతుఁడేమే? కనుక నేమన చెలికినంబువానిపక్షంబైనది. వాఁడుగాక వేఱొకఁడు వానిఁగట్టికొని యేసుఖంబనుభవింతునో.

సీత:—సుఖమా! మరణసుఖమే చెలీ ప్రాప్తించినది; నేఁబోయివచ్చెద.

తార:—ఎచటికి

సీత:—మనచెలితావునకు. నేఁడేస్వయంవరము.

తార:—అటులయిన నేనువచ్చెద. పోదముపదమ్ము.

అనుబంధము 11.

(నిష్క్రమణము.)

చతుర్థరంగము

స్వయంవరమందిరము.

దురాగ్రహుఁడు. సుఖమంజరి. సుమతి. దిగ్దేశరాజులు.

దురా.—(సుమతినివీక్షించి)

అనుబంధము 12.

మ. సుమతీకార్యవిచారతత్పరమతీసొంపార నానందసద్
గ్రహమొప్పన్గనిపోయి రాజవరులన్సన్నారఁగాఁజూడఁజే
యుమ; శీలంబుగుణంబుభాగ్యమును బేరూరెల్లఁ జెర్వొడిచొ
క్కమహీపాలువరింపఁజేయుమ; మహోగంభీరవాగ్జృంభణన్.

సుమ:—మహాప్రభూ! చిత్తము.

దురా:—(సుఖమంజరినివీక్షించి).

ఉ. ఓతల్లీసుఖమంజరీ-వినవె-యీయుర్వీశులన్జూడవే
చేతోజాతసమానవిగ్రహులుసుశ్రేయోయుతుల్భూరివి

ఖ్యాతశ్రీకలితుల్నరేంద్రనిభభోగాప్తిన్సుఖుల్వీరిలో
నీతంబొప్పఁగఁగోరుమా యొకవరున్నీరేజపత్రేక్షణా.

(సుఖమంజరి యూరక తలవంచుకొనియుండును.)

సుమ:—అమ్మా - సుఖమంజరీ రమ్మా! రాజవరులంజూపెద.

(సుఖమంజరి మాటలాడక సుమతి వెనుకఁబోవును.)

అ ను బం ధ ము 13.

సుమతి.—ఉత్సాహవృత్తములు.

మానినీ సునందుఁడీఁడు మాళవాధినేత; స
న్మాననీయుఁడనఘుఁడధికమానినీప్రియుండు; శ్రీ
జానిచరణసేవకుండు చారువాగ్విభూతి; యో
చానవీనిఁగోరి చేని- చాలమేలుగల్గెడున్.

(సుఖమంజరి వానిదిక్కుఁజూడకుండును.)

కానివారిఁ గానకనిచి కన్నవాఁడు కల్మిఁగన్
బూనిసాధుపుణ్యపురుష పూజనీయపద్ధతిన్
మానితంపునడకవాఁడు మగధభూతలేంద్రుఁడో
చానవీనిఁగోరి చేని- చాలమేలుగల్గెడున్.

(సుఖమంజరి వానిఁగనకుండును.)

గానలోలుఁడీనరేంద్రుఁగామినీమనోహరున్
దానగుణవిలాసు; మతినిధాను; భాసమానునిన్
సూనశరసమానరూపు శూరుశూరసేనునిన్
చానవీనిఁగోరి చేని చాలమేలుగల్గెడున్,

[సుఖమంజరి వానిఁగనకుండును.]

భూనభోంతరాళభరిత! భూరికీర్త్యలంకృతుం
డీనరాధినేతకోసలేంద్రుఁడింద్రభోగి; స
త్యానుసారినిరపకారి సానురాగుఁడనఘుఁడో
చానవీనిఁగోరితేని- చాలమేలుగల్గెడున్.

(సుఖమంజరి గనులెత్తి చూడకుండును.)

భానుతేజు; భవ్యదమ్ము; భావజోపమానునిన్
భానుసూనుదానగరిమ! బరిహసించుధీయుతున్
దీనజనవితానదేవ! ధేను; వాంధ్రభూవిభున్
బానవీనిఁగోరితేని చాలమేలుగల్గెడున్.

[సుఖమంజరి చూడకుండును.]

మత్తకోకిల. కుంతలాధిపుడీతఁడో యళికుంతలాగనుగొంటివే
కంతురూపుడిసంతుగొట్టెడు! కాయకాంతిగలాఁడు; గో
రంతయేనిఁగోరంతగానని! యాజ్ఞనార్జితచిత్తుఁడో
యింతిపేనివరించితేనిఫలించునీమదికోరికల్.

[సుఖమంజరి తలయెత్తకుండును.]

తరళ. అలఘువృత్తిఁజెలంగునీవిధి! శాధిపాలునిసత్కులున్
బలవిశాలునిభాసురాంగుని! భవ్యతేజునిసుందరున్
కలుషదూరునిఖండితారిని! గౌరవాధికధీనిధిన్
కలికిపేనివరించితేనిసుఖంబుగల్గెడునెల్లెడన్.

[సుఖమంజరి కన్నెత్తిచూడకుండును.]

తరల. మనసిజనిభు, మణిపురవిభు, సుఖరతు, సుఖమహితునిన్
వనితలమెడఁగనికరమును వదలనిఘనునఘునిన్

గనుఁగొనలసుకరుణఁగలయఁ గనవె కమలముఖరో సీ
కనుభవమగునఖిలసుఖము లనవరతముఁ నవనిలో.

(సుఖమంజరి తలవంచియుండును.)

తరలి. చారునయనద్రవిడవిభుని చారుతరశరీరునిన్
సూరివినుతసూనృతగుణు శూరవిదితశౌర్యునిన్
మేరునగసుధీరుసుకృతి మేలని చెలులెన్నఁగా
వారిజముఖ నీవుఁగలసి వాసిఁగనుమయా భువిన్.

(సుఖమంజరి కనులెత్తిచూడకుండును.)

(సుమతివిసికి, సుఖమంజరిదిక్కుఁజూచి.)

తే. గీ. రాజనందన! భువిఁగల రాజవరులు
మేరుసమధీరులహితవిదారులధిక
శూరులురుసుగుణోదారులేరినేని
వీరివరియింపవైతివి వింతయేమొ.

కం. తనయకుస్వయంవరమ్మని
వినవమ్మా నీదు తండ్రి వీరిని రప్పిం
చెనుగద; ఘనులకగౌరవ
మును సేయుటతగునటమ్మ? ముదితరో యిటులన్.

తల్లీ సుఖమంజరీ! రాజవరులనేరినిగోరని చిత్రంబేమో తెలియకున్నది.

సుఖ:— తే. గీ. సుమతి నీమతి చతురతఁ జూపఁదలఁచి
భూవరుల నెంతేము దముగాఁ బొగడితీవు
నావరులుగారు వారేరు నమ్మవయ్య

సుమ:— సుదతి నీవరుఁ డెవ్వఁడో?

సుఖ:— చూడవీఁడె.

ఉ. చూడరవీఁడెనావరుఁడు సూనశరుండనఁనొప్పువాఁడు

సుమతి.— హా

పాడిదెవీఁడు రాజునకుబంటుగదా వరియింప

సుఖ.— చాలు;నో

రాదెనదెట్టునాదుహృదయాంతర వాసునినిట్టులాడ

(అనుచుపుష్పహారంబు విగ్రహంబుపై వేయంబూనుట.)

దురా:—(దురాగ్రహంబుతో గోపంబున లేచి) ఛీ!

కూడదు, వాఁడునాథుఁడు, కూడదువేయకుపుష్పహారముల్.

(అనుచుపుష్పమంతలో సుఖమంజరి దామంబువేయును.)

ఉ. చెంతకుఁ జేరరానినిజసేవకునీచువరింతువంచుఁదాఁ
బంతముఁబట్టి; పట్టియిటుపాపపుఁగృత్యమునసల్పెనయ్యయో
యెంతటిదుర్యశంబునకు నేర్పడనస్సుతఁజేసెనక్కటా
యింతటికోర్చినట్టి సుతయెంతటికోర్వదు ప్రాణముంచినన్.

గీ. పట్టిదే? యదిచండాలుపట్టిగాని
పట్టితలగొట్టఁబోసఁగదేపాపమిలను
.........ప్రాణహానికినోపుదుమానహాని
కోర్వఁజాలనుసుమతినే నోపబ్రతుకు.

[అనుచు మోచింది తలయూది]

సుమతీ యనుమానించెదవేల? దీనిందలగొట్టుము.

అనుబంధము 14.

కం. తనజనకునియశమెన్నని
తనయుభువినినుండఁదగదు తప్పక దీనిన్
గొనిచనికుత్తుకఁగోయుము
మనమునననుమానమేలమంత్రీనీకున్.

సుమ:— మహాప్రభూ! మీయానతి శిరసావహించిచేసెద; స్త్రీహత్యచే రాజ్యంబునకు నపయశస్సువచ్చునని భీతిఁజెందెద.

దురా:—[ఇందుకు రోషించి] సుమతీ! దీనిమొగంబు నేఁజూడనోప. దీనిం గొనిపోయి చెఱనుంచుము. ఈదారువాకారంబు నైనమా కారాగృహంబు చెంతనిలుపుము.

[అనుచు వెళ్ళిపోవును.]

సుమ:— తల్లీ సుగుణమంజరీ! సుఖమనుభవించునదృష్టమున నెంతటిదుఃఖంబునకుఁ గుఱియైతివే నీయట్టి సుగుణమణిని చెఱఁద్రోయనగునా?

సుఖ:— మంత్రీ! ఈదారువాకారంబుననున్న వరునింగూడి కారాగృహంబున సుఖంబుననుండెద. చింతిలనేల?

అ ను బ ం ధ ము 15.

ద్విపద. ఏలరాసుమతినీ । విటువంతఁగుంద
చాలమేలొనరించె । జనకుండునాకు
కారాగృహంబునఁ । గాంతునితోన
కూరిమినుండుమా । కూతునయనుచు
పరమదయాళుండై । పలికెనాతండ్రి
వరునిఁబూజింపుచు । వనితతానచట
నుండినఁజటనే । యుండుసుఖంబు
ఖండితమిదిగాన । గలఁతఁజెందకను
మతిసందియింపక । మంత్రివేగమున
బతిమానసెరవేర్చి । బ్రతుకుమాధునిని.

మంత్రీ! ఏసంధియంబునకు నీవతిరయాన నాచేప్పుము.

సుమ:—సుఖమంజరీ! రాజాజ్ఞ నేనెరవేర్చెద. రైకంబునకు శీఘ్రంబున సుఖంబోగం గుఁగాక.

[అనుచుఁ బ్రద్యుమ్న విగ్రహంబుతో దీసికొనిపోవును.]

(నిష్క్రమము.)

పంచమరంగము

జయపురిపట్టణము - రజపుట్టుసింగు జస్వంతసింగు.

రజ:—ఏమోయిజస్వంతసింగు, ఇటులున్నావు. యుద్ధమునకు వెళ్ళవాయేమి?

జస్వ:—యుద్ధమెచ్చటికోయి? ఏమికుంపటిచెప్పిపెట్టితివి?

రజ:—ఓరిపిచ్చీ! ఇంకారాత్రిలెక్కలోనున్నావే? ప్రచండవర్మ పంపినకబురు నీవింకను వినలేదా?

జస్వ:—ఏమది. వినలేదే.

రజ:—ఉదయపురిపైన యుద్ధమునకుఁ బోవలెనోయి.

జస్వ:—ఏమీ? యుద్ధమా! ఉదయపురిపైననా? ఏల? ఉదయపురి రాజుబిడ్డను మన యయ్యకిచ్చి పెండ్లిజేస్తాడని వినియుంటినే?

రజ:—ఆపెండ్లియుద్ధమే యిదోయి.

జస్వ:—పెండ్లియేమి? యుద్ధమేమి? చక్కగా విచ్చిచెప్పవోయి?

రజ:—ఉదయపురిరాజునకు మనరాజుపైఁగోపమట. మనరాజుప్రతిమ, బంటుగా, దనయింటిముందర బెట్టినాఁడట. తనపిల్లకు స్వయంవరమట. ఆమిటారికూతురు మనరాజును వరించెనట. ఆరాజు తనకూతురిని చెఱలోనుంచినాడట. రాజు అవునుగావిప్రవేషమున యాపిల్లను దెచ్చికోవలెనట.

జస్వ:—నీ "ఆట" లు చాలునోయి. వినుచుండగానే నాదేహమంతామండుచున్నది నేనిప్పుడేపోయి ఆరాజునుగట్టి ఆపిల్లను దెచ్చి మాయయ్యకు పెండ్లిసేసెద. మాయయ్యయొకనికి బంటుగా నుండేవాఁడేమోయి? అట్టిరాజుల నెందరినిం దనబంట్లగా నుంచుకోఁదగినవాఁడు. ఇట్టిమాట వినరాదు.

ఛీ. ఛీ. నేనిప్పుడే వెళ్ళెద (అనుచు వెళ్ళును)

రజ:—నేనువచ్చెద. (అనుచు వెళ్ళును)

(నిష్క్రమము.)

శ్రీ

సుఖమంజరి నాటకము.

తృతీయాంకము - ప్రథమరంగము.

ఉదయపురి - ప్రద్యుమ్నుఁడు - సంజయుఁడు - ప్రచండవర్మ.

దురాగ్రహుఁడు - రజపుటసింగు - జస్వంతసింగు.

ప్రచం:—(ప్రద్యుమ్నునికివందనంబుఁజేసి)
మహాప్రభూ! ఆపాపిదురాగ్రహునిఁ బోగుసంబుట్టికట్టి తెచ్చితిమి. మఱేమియాజ్ఞ యొసఁగెదవో?

అనుబంధము 16.

ప్రద్యు:—ప్రచండవర్మా! నీపరాక్రమంబెంతగొనియాడినను దీరదు...ఏడీ...ఆద్రోహి నిటు దెమ్ము?

ప్రచం:—రజపుటసింగు ! జస్వంతసింగు ! ఆద్రోహినిటు దెండు.

రజ:—మహాప్రభూ చిత్తము.

(దురాగ్రహునిఁదెచ్చి ప్రద్యుమ్నునికాళ్ళపైఁబడఁద్రోయుట.)

ప్రద్యు. శా. క్రూరా ద్రోహి కులాంతకా యధమ నీకున్నట్టుగా మందిర
ద్వారంబుందునన్నునిల్పఁగను నీ వాశించితే రా; సరే;
గారాముంబులపట్టి యేయకృతిస్థావించెరా? యోరి; యా
కారావాసమె, కాంతకు, న్గతిన నీగర్వంబుఁబోకార్పనే.

(ప్రచండవర్మంజూచి)

ఆ. వె. తన్నదుబంటునను చు । ననునాడెఁగావున
నీనివాయిఁగొట్టి । విడవనగును
మగువయనకనీఁడు । పొగరునఁజెఱనుంచె
గానవీనిఁగట్టి । కావనిదుమ.

ప్రచండవర్మా! వీఁడు ద్రోహి-వీని వెంగంబుఁ జూడనోవ. వీనిం గొనిపోయి ప్రాఁర
ముగ కారాగృహంబున నుంచుము.

అ ను బం ధ ము 17.

ప్రచం:— మహాప్రభూ! చిత్తము (అనుచు దుర్గ్రహునిఁ గొనిపోవును.

ప్రద్యు:— (సంజయుం జూచి) (చింతచే) సంజయా!

ఉ. అన్నులమిన్న యారమణి యక్కట; నాథునిఁ గానుగన్నుఁ దా
నెన్నిన కారణమ్ము ననుహీనులభంగిని కారఁ జిక్కె! హా!
చెన్నటి యెన్ని బన్నములు నొందుచునున్నదొ! పాపిసేనయో
సన్నుతమంచు నే నెటుల సారసనేత్రకు మోముఁ జూపుదున్.

(అనుచుఁ జింతిలుచుండును)

సంజ:— సఖా! నీకిప్పుడింతచింత సంభవించుటకుఁ గారణంబు దోఁపక యున్నది. ఏమి! ఇటులైతివి... నిజము-నిజము-కారణంబు నాకుఁ దోఁచె. అనాఁడాయుపవనంబున నాపనజానకు నీమనంబిచ్చియా వనితమనంబు నీవు దొచ్చికొంటివి గాన సుఖంబులు నైతము మనంబుల ననుసరించిన వి కాఁబోలు.

ప్రద్యు:— ఏమిసంజయా! నేను ధీరత్వంబుఁ గోల్పోయి మనసంబు కెవగలంబొగ నెదనసినదా దవా?

సంజ:— లేదన్న-కష్టసుకలము గఫలంబొట్టింది దానిననుభవింపక చింతసేయనేల?

ప్రద్యు:— నిజము. నేనిపుడేపోయి యాతరుణిని బంధవిముక్తంజేసెద. నీవు రమ్ము.

(నిష్క్రమణము.)

ద్వి తీ య రం గ ము.

(ఉదయపురి; కారాగృహము.)

సుఖమంజరి - ప్రద్యుమ్నుఁడు - సంజయుఁడు.

అనుబంధము 18.

సుఖ.--మ. జగతీపాలునికన్యకామణిగ నేజన్మించి జన్మించినా
దిగనేకష్టముఁ గన్నెయుంగరిఁ బుధుర్విక దీపించి; సౌఖ్యంబులం
దగనీ రాజకుమారునాఁ వరునిగా ధైర్యంబునం గోరితిన్! హా!
పగఁ బాణంగని మేని దైవమ! యయో ప్రాణంబు నెట్లో పుడున్
హా- హా- ఈశరీరము దుర్భరము. దుర్భరము.

సీ. సోదరుఁ గాని వసుధుఁ । డంగ్రిదైరము పూనె
ననటనాఁడుఁ బ్రదుకు । హాస్యమయ్యె
గానకోసలుండు । గాశఘాతముఁ జెట్టు
జీవమేలవలదు । సిగ్గుబోటు.

[అనుచు మూర్ఛించి]

చం. వనమున నాథుఁ డాయుష్యసనవారిధిలోఁ బడిగట్టుఁ జేరుదా
రినిఁ గన కేను తాళిలిని, రిత్తగు మేను ద్యజింపఁ గోరితిన్,
గనికరమూని యీవరునిఁ గాంచుచునిఁ జేయ రక్షావిజన్మనుం
దునవముననస్తు రారి, నలఁతున్నది నాడు మొరాలకింపరా.

(అనుచు మూర్ఛచెందబడియుండును.)

[ప్రద్యుమ్న సంజయుల ప్రవేశము]

ప్రద్యు:— సంజయా! ఇదియోః నా ప్రాణప్రియురాలి స్వాతంత్ర్యమును బోకార్చిన కారాగృహము. ఈకవాటంబేవ్వఁడే నేభేదించెద.

అనుచు కిటికీలిరగఁగొట్టును.

[లోపలికిఁ బ్రవేశించి సుఖమును జరిజూచి యుత్కంఠతో]

కం. వలఁజిక్కుపులుగుమాడ్కిని
యలికుంపెల చెలినుచిక్కియలసి సోలసితా

నిల్వవాఁ జెనో కోఁ ప్రాణా
నిలిచియున్నదో లేదో! యకట నే నెట్లు సైతున్.

(అనుచు దేహమంతయు నాసిక సమీపంబునఁ గేలిడి చూచుట)

ప్రాణము యున్నది. మూర్ఛలో మునిగినట్టుతోఁచెడు (అని గాలివీచును)

కం. కలికీ కఠినాత్మునిఁ గనఁ
గలిగె గదే నను చుగన్నుఁ గనమూతపడన్
చలమొప్పఁ బూనితివో? ని
ష్కలుషాత్ముఁడఁ గన వెనన్నుఁ గారుణ్యమునన్.

(సుఖమంజరి మూర్ఛఁ దేరి లేచి ప్రద్యుమ్నునిఁ గని యచ్చెరువంది తలవంచికొని యుండుట.)

సీ. వాడియు సోగసింత వాయని మోమేల
ధనములు బూని మాడ్కిఁ దాఁచెదీవు!
కన్నిటి చేఁబులుక డిగివన్ని యగన్న
కనుఁగవ నను నీవు గనవదేల!
పాపాత్మునను గూడి పలుకఁ గఁదగదని
మౌనమూనితో నీవు మగువయఁటుల!
నిను జెఱనిడిన నీ జనకుని జెఱనిడ
ననిచితి భయమేల వనితసీతు!

(సుఖమంజరి దిగ్గన లేచి)

సుఖ:—గీ. మనుజనాథ నీదు! మామను జెఱసుంచ
నసుపఁదగునె? యకట? యఘముగాదె!

ప్రద్యు.—వనిత నిన్ను వాఁడు పసరుగఁ జేయఁడే!

సుఖ.—కాదు - కాదు; నాదు కర్మఫలము.

ప్రద్యు:—సుఖమంజరీ! నీ వెంతటిసుగుణోదారవే? నాపూర్వజన్మసుకృతఫలంబున నాపాలిటిభాగ్యలక్ష్మికై దైవంబునినుంజూపె. సుఖమంజరీ! నీజనకునిచెలిమి నుండివిడువ నాజ్ఞయిచ్చెద. మనముజయపురికి వెళ్ళెదము. సంజయా! రథంబుసిద్ధముసేయునాన తిమ్ము.

అ ను బం ధ ము 19

(అనుచునిష్క్రమింతురు.)

తృ తీ య రం గ ము.

మా ళ వ పు రి.

వ ర ల క్ష్మి - పా ర్వ తి.

పార్వ:—వరలక్ష్మీ! ఏమే చింతసేయుచున్నావు. నీమొగండేమయినాయనెనా?

వర:—నయ్యో: ఏమైనాయనునట్టి పాపాత్ముండేమే నామగండు. ఇపుడేపిట్టపిడుగువంటి రొకమాటవింటిని. అందుకుచింతసేసెద.

పార్వ:—అదియేమిమాటే.

వర:—పార్వతీ! నామొగండుయుద్ధమునకుంబోవలెనట.

పార్వ:—ఏమి? యుద్ధమునకా? ఎవరిపైన.

వర:—జయపురిరాజుపైననే.

పార్వ:—జయపురిరాజుపైననా? యుద్ధమా: మనరాజునకా? అబ్బా: వాడునిండాపరాక్రముడనివిన్నానే? మనరాజునకు యుక్తులు వానియందుపోటునా? ఇంతకు యుద్ధమేలనే?

వర:—ఏమే? అటులడగెదవు. రాజుసేయుయుద్ధమునకు గారణమేముండునే? పణతో లేక పణమో: ఒకమగువనువాండుగోరి తీసికొనిబోయెనట. ఆమగువవీనికి గావలయునట.

పార్వ:—రాత్రింబవళ్ళుయీరాజులుమగువలపైబడిచస్తారుపోనీపనిలేకపరులసొమ్ముతినితిని బలసియుంటారు. ఏమిసేసేరు. చాలింక. నామగండేమయినాయుద్ధానికిపోతా

దేమోవిచారించెద. పోతానన్న వానిదేమి; బట్టిపట్టిని లేసెద. నాకుముందాధారంబు జూపిముందడుగు పెట్టుమని మొఱపెట్టుచున్నది.

పర:—పార్వతీ! నీకేమిరాచే; తనకుసుగుణ కావలసివుంటే భూరిసుగుణములమగండ్రను బంధవలెనటే. ఇంతకునీనిక్రిందటినుగుణములున్నారే. వాండ్లతో యేమ్మువ్వాలక చస్తేయేద్వను మఱొకటికావలెనా? నాకుచస్తే వానివిధవలకు ధనమున్నది. భాగాలనిబలని విచ్చలవిడిగుంటారు. నామగడుచస్తే నే విచ్చాలెత్తవలెనా? బాగున్నది. నీవుచేసినట్లే నేనుకేసెద. నీనికినేనువంటిదిగన్నట్టు బిడ్డలుగన్నానే. ఎవరికోసరము. రాజునడిగితెచ్చిని.

(అనుచు నిష్క్రమింతురు.)

తురీయరంగము.

ఉదయపురి.

దురాగ్రహుండు - సుమతి - ప్రతాపుండు - చారుడు.

దురా:—మ. సుమతీ! నాబ్రతుకిట్టురిత్తయగునంచున్న స్వప్నమందైననిక్కముగానమ్మంగనైతి నెప్పుడకటా; త్మాపాలసేవ్యుండనై;
రమణీయోన్నతరాజ్యభోగముల నేరంబిల్లినన్నాన్యుండై;
క్రమమేదద్దు దకోక్కహీనునకుఁ గారంజిక్కితిన్ముక్కితిన్.

ఈయవమానపుజీవంబున్న నేమి; లేకున్న నేమి; మానహానియగు మానవజన్మంబువ్యర్థంబు.

ఆ. వె. కరికిశోరమకట హరిఁజిక్కఁబట్టెను
బక్కనక్కయకట పట్టెఁబులిని
హీనమానవుండు మానవనాథునిఁ
బట్టెఁబ్రల్లదములు పలికె సుమతి.

ఇఁక నేశరీరంబు ధరింపనోప. (అనుచుఁ జింతించుచుండుట.)

సుమ.—ఉ. మానవనాథ, యీవనటమానర, కాలముగానివేళలో
భూమిశసత్ప్వేడజాలనుండి వోగనబోయకునుక్కడక్కఁబ
ల్కినతదోషఁబిక్కఁడె! సుచేతుసిఁబట్టెరెరాక్షసాధముల్!
లీనతసీవు చింతిలఁగఁబేరు నెమీటికి నకార్యనిత్తజేర.

మహాప్రభూ! మీరు ప్రముచింతించుట గతజలసేతుబంధనంబు. వైరశుద్ధికి మార్గంబు విచారింపవలెనుగాని చింతింపఁ ప్రయోజనంబు లేదు.

(చారులువచ్చి వందనంబిడుట.)

చారులారా! యేదృశసమాచారంబు లేమునంటిరా.

చారులలోకఁడు:---దేవరా! మాళవపురిరాజు విజయసేనుండు ప్రద్యుమ్నునింబట్టి-వధింప నుద్యుక్తుఁడై జయపురిపైన దండెత్తి పోవుచున్నవాఁడు.

దురా:---చారులారా! మంచిసమాచారంబుఁదెచ్చితిరి.

(మంత్రిదిక్కుంజూచి) సుమతీ! వైరశుద్ధికునకు మంచిసమయంబు దొరికె. ఆప్రద్యుమ్నునిచే నేఁబడినపరాభవంబునకుని, యీవిషయసేనుండు వానినవమానింపంబోవుచునుగాఁబోలు. నాకునుపకారంబు సేయఁబూనిన వీనికి సాహాయ్యంబుగా నాదేశంబులోని సేనయంతయుఁబోనిమ్ము (ప్రతాపునిదిక్కుంజూచి) ప్రతాపా! సేనతో నీవిప్పుడే వెళ్లుము. ఆ చండాలుని రొటులనయినం బట్టితెమ్ము. (సుమతిదిక్కుంజూచి) సుమతీ! నీవును వెళ్లుము. మీరు వానింబట్టి తెచ్చునంతవఱకు నేను రాజ్యరక్షణ చేసికొనియెద. ఆలస్యంబువలదు మాటు పలుకులాడకు; శీఘ్రమ్మున వెళ్లుడు. త్వరలో విజయసేనుని మార్గంబునన్గలసి వానికివలయు సాహాయ్యమంతయు వలదనక చేయుఁడి.

సుమతిప్రతాపులు:--- చిత్తము.

(నిష్క్రమింతురు.)

పంచమరంగము.

విజయసేనుఁడు - సాయన్న - మాయన్న.

మాయ:---సాయనా! నీయోచన తెన్నుగనున్నట్టు నాకుందోఁచదు. ఆ ప్రద్యుమ్నుఁడు

పరాక్రమశాలి. పోరిన జయాపజయంబు లెట్లుండునో; నాకోరిక ప్ర
యుంపునోదెడు ప్రభువులందసనము సమ్మతించిన రెండు రాజ్యంబులు మనకు
దక్కును. పైగా నామకవ మునప్రభుస్థలవారిపశమగు.

విజయ:---మాయనా! నీవు యుక్తిశాలివనిగదా నేనెప్పుడు నిన్నాదరించుట. నీవుపన్నిన
యుపాయంబేమి? శీఘ్రంబె తెలుపుము.

మాయ:---(ఇంచుక రొమాంచించి) మహాప్రభూ! దుర్గాగ్రహాని సేనయంతయు మీకద్ద
నున్నది. దానినే బాహ్యభాగంబుననున్న మనసేనలో ముందుపోనిచ్చి, మన
ముత్తరభాగమందున్న కొద్దిసేనలో సుదయపురికింపోయి సేనాపతులై
యున్న యాదుర్గాగ్రహాసేనబట్టి యారాజ్యంబాక్రమించి వానింగూఢ
ముగా మనవెంటదోసిపోయి యుండటి సేనతో గలియుదము.

విజయ:---ఈ యుపాయంబు బాగాయున్నది. ఒక రాజ్యంబు మనవదోరకెను సంది
యంబు లేదు. ఇంక రెండవరాజ్యము.

మాయ:---యుద్ధములేక యొకరాజ్యంబు వచ్చెనుగదా; ఇంక రెండవదెట్లన్న మనసేన
తో జయపురికేందుకదూరంబుననిలిచి యుదయపురిమంత్రి సేనాధిపతులతోఁ
గార్యాలోచన చేసినవారింబలె నీంతుకబోదింతము. ఎప్పటి దుర్గాగ్రహుం
డునవలయుల్లని జూచి సత్కరించి మంత్రియుపురోహితులుగా దనకెనయుఁడు
వెడ్లిసేయవచ్చి దూరంబున విడిసియున్నవాడని వానిమంత్రిచే సమాచా
రంబు బంపినచో వాఁడు పరాక్రమగర్వంబున నిందుసేనతోవచ్చును.
అసమయంబున ముందుగాపడిన మనసేనయందుయుఁ జుట్టికొని వానిం బట్టవచ్చు.

సాయ:---ఈ యుపాయంబు ఫలింపజేయుట యెందుకష్టసాధ్యంబు. సుమతినంది
చతురతగలవాఁడుగాన వానినమ్మికగొం దగినమాటలాడి కార్యసాధనంబు
నకు మార్గంబుగల్పించు.

విజయ:---పైరెండును బాగాయున్నవి. ఎప్పటికిసేయంగవలసినదేమి? మనరాజ్యంబు
గావలదునుగదా?

మాయ:---రాజుదిక్కు వడినచో సేనకుబలతగ్గును. అనకుదారింబాలాచి యుపాయంబే
నోకసమాచారంబు బంపవలయును.

సాయ:---తెలిసెను తెలిసెను బాగాయున్నది.

మాయ:---ఆ యుపాయంబు సరసముగా ఫలింపకున్న నించుక విరసంబుగానయిన ఫలించును.

విజయ:---మాయవా! మగువనాకై వశంబగుననుటకు సందియంబు లేదు. అటులయినచో మీ యిరువురికి రాజ్యంబిచ్చెగి పుంచిది. త్వరగా మనము వచ్చిన యుపాయంబు కొనసాగింతము. ఆలస్యంచేల పోదము రండు.

(అనుచు నిష్క్రమింతురు.)

శ్రీ

సుఖమంజరి నాటకము.

తురీయాంకము. - ప్రథమరంగము.

జయపురి - సుఖమంజరి - సంజయుఁడు - సాయన్న.

సుఖ:---సంజయా! నాజన్మంబు వ్యర్థంబయ్యె. దైవంబు నాకుదూరమయ్యె.

మ. అకటా! యింతటివ్యర్థజన్మమని స్వప్నావస్థయందైననోఁ
పకపోయెన్ననుఁగన్న నాఁడె వెసనాప్రాణంబుఁబోకార్పకే
తకునన్నుస్తుతిసేసె నిర్దయమహాపాతవ్రైరి నేఁ జేసితో
సకలైశ్వర్యవిశునిఁ, బ్రాణనాథునిఁ, గనన్నాభాగ్యంబో? సంజయా.

సంజ:—కం. అమ్మా! యరికుహనోపా
యమ్మునఁబడి పెంపుసెడినయా విభుఁగనఁగా
నెమ్మెయినగునబలవు; దై
వమ్మిటులన్నిదు బ్రతుకువమ్ముగఁ జేసె.

సుఖ:---హా! పాపిష్ఠీ! నా చిన్నంటివచ్చితివె! నావిభునిఁ బాపితివే.

చం. కనికరమింతయేనిమదిఁగానకనన్ననిశ్చితంద్రిద్రో
సెనుచఱ, నచ్చటేనువగఁజెందుచునుంటిని; గొంతకాలమున్
జనెనటుపిమ్మటన్విభుఁడుసాహసలీలనన్గ్రహించెవెం
టనెవిధియంటిబో పెనకటాసుఖదిన్విభుఁబ్రాణనాథునిన్.

కం. తగదనక తండ్రిచెఱనిడ
పగవకుమనిగాచినట్టి వరుఁడిపుడకటా
పగవానిచేతఁజిక్కెను
తగువెరవున్గానవానిఁదప్పించుటకున్.

సంజ:---తల్లీ! సుఖమంజరీ! మనమంగల సేననంతయున్గూర్చికొని రౌద్రిపైఁబడిపోర యత్నంబుసేయు సమయంబిది. వ్యసనంబునకుఁదఱిగాదు.

సుఖ:---సంజయా! సేనయంతయుఁ గలఁతపడి చెదరిచెదరి యేనిషయంబునకైన సుఖంబుగాకయున్నది. కొందఱు ధీరులాయత్నంబునకు సమ్మతించి చిచ్చయిన తొచ్చదమనిరి. ఇతరులు దానికియ్యకొనరైరి.

[సాయన్న నిర్భీతిగ నచటికివచ్చుట.]

సాయ:---సుఖమంజరీ! కేసవయసేనని సఖుఁడను. సాయన్నయనువాఁడను. నారాజుపంపున నిచటికివచ్చితిని.

సుఖ:---సాయన్నా! వాఁడేలనిన్ని చటికిఁబంపెను.

సాయ:-చం. చెలియరొగానవేవిషయసేనుఁడుభూరికళావిశారదుం
డలరులతోడుకేళికిని యంగనరమ్మనె;

సుఖ.- ఛీ! దురాత్మ పో

సాయ.- చలమునజంపునీజనకుసత్యముజంపుసునీదునాథునిన్
మలకలఁబెట్టినిన్నుఁగొను;మానుఁడునమ్ముముదీనిమానినీ.

కావుననీవు పాణిగ్రహణార్థమై నీజనకునిప్రార్థనంబు, సంతతంబు నధికంబగు నీనాథుని ప్రాణంబు రక్షింపుము. ఇందులోనితత్వంబు బాగాయోచింపుము. నీవు సమ్మతించినను సమ్మతింపకపోయినను, వాఁడు వినుంగొనిపోవుటనిజము. సమ్మతించిన నీవు సుఖంబు గొనుటయేగాదు వారిరువురి ప్రాణంబులు రక్షించినదానవగుదువు; గాన నీకెంటిలో నైక్యనీకు సమ్మతంబో ప్రశ్నంబె తెలుపుము. నాకుఁగాను నాథుఁడుగాదియుండుము.

[సుఖమంజరికన్నీరురాల్చి కార్యంబుఁదెచ్చికొని.]

(స్వగతము) గీ. అకటవిషయసేనుడక్కటికముమాని
నాదువిభునిమఱియునాదుతండ్రి
జంపబూనినాడెచలమూనిదైవమా
యేమిసేయుదాననిపుడునేను.

[అనుచుయోచించి.]

(ప్రకాశముగా.)

గీ. ప్రాణమునకుభదులుప్రాణంబుబూటగాఁ
గొందురననిఁగాదె; యిందురెండు
ప్రాణులకునునొక్క; ప్రాణినిఁగోరెను
గానదానినియ్యఁబూనితేను.

సాయన్నా! మంచిది. ఈకార్యంబునకు నాచెలులఁగొండటింగూడి యీది నంబున నర్ధరాత్రంబునవచ్చెద. మఱియొకటి.

కం. పరపురుషులున్నయెడకుఁ
ధరణీశునితరుణిరాకలగదుగదానన
గ్గరుణించిచినీదుసఖుఁడది
పరికించినఁబరమసుఖము బడయునిజముగన్.

సాయన్నా! పరపురుషులున్నయెడకు రాజస్త్రీలురాఁకెల్లదుగాన వాసమ

యుండునఁ బురుషులేరను పదటునుండనిద్యాపటులాసతిమన్న. నిజమ్ముగాఁ బలికి
న కాలంబునకు నేవచ్చెద.

సాయ:— సుఖమంజరీ! నీపలుకులసీతిదూతంబులుగాన నీయానతికిఁ నిలుచెద. పో
యివచ్చెద. కాలంబుకుఅవకము.

(సాయన్న నిష్క్రమించును.)

అనుబంధము 22.

ముఖ:— ఈసమయనేనుండను విషయాధీనచేతస్కనై మానావమానంబులు గణింపకయుం
తటిహీనకృత్యంబునకులోఁబడెను. మంచిది. ఇకకార్యంబునకుఁదగువేరవుసేఁ
జింతించితి. నీవువెళ్ళి మనసేనాధిపతినిపుడే నాకెంకువస్త్రంబము. అలస్యంబున
కుఁగాలంబులేదు. పొమ్ము.

సేవ:— తల్లీ! సేనానిసేనిపుడే బంపెద

(నిష్క్రమించును.)

ముఖ:— అకృత్రిమునికృత్యంబునకు మారుకృత్యంబునలిపి నానాథునిప్రాణంబును నాత
నకునిప్రాణంబును రక్షింపసాహసించెద. శ్రీహరినాయుద్యమంబునకు సాహా
య్యుండయ్యెడుఁగాక.

సీ. పలుపలుపాంచాలిపలుపలాకర్షింప
వనితనుగాచెనెవ్వానిమమత
సతిసునందనిభానుగతిబాపిపతిమృతి
జోనాడఁజేసెనెవ్వానిమహిమ
సాహసంబునసతిసావిత్రినాథుని
బ్రతికింపఁజాలెనెవ్వానికరుణ
రక్కసుచేఁజిక్కి క్రుక్కుమదాలసా
హీనతఁజెరచెనెవ్వానిఘనత

గీ. అట్టి దేవుమహిమ యిట్టంబుగా నమ్మి
నాఁడు మనమునందు నాథుని లిపి
భూరిసాహసంబుఁ బూనితిఁ జేయఁగ
గానమానహానికలుగదిఁదు.

[నిష్క్రమించును]

ద్వితీయ రంగము.

విజయసేనుని సేన. సాయన్న.

అనుబంధము ౨౩.

సూరుఁడు:—ఏమిరోయి? ఎంతటిపోటుమానసులమనీ మనము. ఔరా మాజబ్బ: ఏయీటెపోటు లేకనే రెండు దేశంబులు గెల్సితిమి?

వేగుఁడు:—ఈటెపోటేలనీ- మాయన్నగారిమాటపోటుసాలదా?

సూరుఁడు:—నిజమనీ - వానిపోటుమాట గుటిచా గాతసులును. అవ్వా: వాడెన్ని విద్దియలుగఱసెరా?

వేగుఁడు:—కాకన్న: మాయయ్యయింతాయంతకులోనయ్యేవాడనీ.

మారోడు:—(ప్రవేశించి) ఏమిరోయి యిటులున్నారు. మనము దేశంబు గెలిసినవారము. ఊరంబడి కొట్టి కొల్లలాడి దుడ్డు దోసుదామురండనీ- జాగేలనేసేరు?

సూరుఁడు:—మీరుయూరంబడి దుడ్డు దోసండి- నేనొకమంచియూడిదాన్ని బట్టిజెస్సెద.

మారోడు:—నీ- నీ- నీ- నీ- అజారిజోలిపోరాదని. రాజు దిట్టును.

సూరుఁడు:—పోరోయి? మీకేమిచెల్సని. మనఅయ్య యాడిదానికి కాదేమనీ వస్సినది. అయ్యరాజు పెండ్లమును బట్టితే నేను బంటు పెండ్లమును బట్టెద. అయ్యనన్నేమి సేయఁడు.

వేగుఁడు:—చేతకానివాఁడనీ. ఆడోరిజోలికిఁబోకాదు.

సూరుఁడు:—అవునోయి - మీకు పెండ్లములున్నారు. దుడ్డు దోసుకుంటారు. నాకుదుడ్డున్నది. పెండ్లమును దోసిలెస్సెదను.

వేగుఁడు:—మాకోడు సీ- సీ- సీ- పాపము- పాపము-

(సాయన్న ప్రవేశము.)

సాయ.—ఓరీ భటులారా! మీరిప్పుడుదప్పుత్రావినారు. గద్దలకుఁసేదుచున్నారు. మీకుఁ క్రూరదండనవిధింతును. మీరువేకువవఱకీచటికిరాఁజనదు. ఈప్రాంత్యంబునఁ గాలిడఁజనదు. దూరంబునకువెళ్ళివిశ్రమించుడి. శీఘ్రంబునవెళ్ళుడి.

భటులు.—మంచిది దేవరా మంచిది. (అనుచునందఱునిష్క్రమింతురు.)

తృతీయరంగము.

విషయసేనుఁడు. సుఖమంజరి. చెలికత్తెలు.

విషయ:-ఉ. ఆరమణీశిరోమణివయస్యలతోనిటులర్ధరాత్రిశృం
గారముమీఱమారునిసుఖంబులలోఁదనివొందఁజేయని
శ్చైరుసుపంతమానునృపశేఖరయంచుసఖుండువల్కె;నా
మారునిమేటితేజదవిమాటలవిందుభుజించుటెప్పుడో.

వ- సాయంకాలమునుండి యూస్మారసనయనకైవేచినాడను. ఇప్పుడుపలు దిక్కులనిశ్శబ్దంబయ్యెను. ఆరాజీవముఖియింకను రాకయున్నది! వచ్చును రాకయుండునా ? రాకదక్కునా ?

కం. రవిజాతెఁబశ్చిమాంబుధి
దివితారలకాంతిమీఱెదివ్వెలమాడ్కిన్
భువిజంతుజాలమెల్లన్
చవినిదురందాతె; నాతెజనులరవంబున్.

(అనుచుఁబ్రొద్దు జూచుచు) వ- యింకనునపురేయికినొకగడియయున్నదే [అనుచునించుకచింతించి మరలప్రొద్దుఁజూచి]

గీ. పవమానసనులజవమునకన్నను
ఖండితముగమెచ్చుఁగాలచక్ర

వేగమునేఁడువారు వెజ్జై వారీభువి
నొక్కగడియనిలిచెయుగముమాడ్కి.

[అనుచుఁజింతించుచుఁ గాలంబుఁ బుచ్చుచుండెను.]

[ఒకదాసిప్రవేశించును]

దాసి.—విజయసేనమహాప్రభూ! జయపురిరాణిగారువచ్చి దూరంబునఁజెలులతోఁ వేఁచియున్నవారని తమకునెఱింగింపవచ్చితి.

విజయ.—[సంతసించి] దాసీ యిట్టిశుభసమాచారంబు దెలిపిహర్షింపఁజేసిన నీకునిదిగో యిచ్చితినొక యమూల్యాభరణంబు; [అనుచును ముత్యాలహారంబిచ్చి] దాసీ-నాప్రాణప్రియురాలు దూరంబుననిలువనేల?

చం. వనితరొ వేళమీఱెక్కనివంతలఁగుందుచునుంటి,వచ్చెనే
మనసిజురాణి; నావలచుమానిని; ముద్దులకీరవాణి;ర
మ్మనవెసఖీరయమ్మునభయమ్మిఁక నేటికే? యన్యులేరిటన్
గనినను లేరు, నానకును గారణమించుక లేదుచూచినన్.

తరుణీయన్యపురుషులేరు నీతోపునలేరుగదా. ఏలనీరాణిదూరంబుననిలిచెను?

దాసి:—కం. మానవనాథా వినుమా
మానితమనిపురుషునెడకుమానినియేలా
దానైవచ్చునునీవే
చాననుగనితెచ్చిపరమసౌఖ్యముగనుమా.

పరస్త్రీలగోరువారికిది ధర్మమార్గంబని నాకుందోఁచెను.

అనుబంధము 24.

విజయ.—మగువా నిజము. ఇదియే నాకు మంచిమార్గంబనితోఁచెను. ప్రొద్దుపోనేల నే నే నాప్రియురాలిసన్నిధికింబోయి పిలిచికొనివచ్చి యుందరానిసుఖంబులన్ని యనుభవించెద (అనుచుదిగ్గునలేచి ముందనుగికుసంతలో గొండటుస్త్రీవేషధారులగు భటుషు

లుపద్రవపుట్టించినవానిఁబట్టి బంధింతురు.)

(సుఖమంజరి ప్రవేశము.)

(విజయసేనునిఁదీసికొనిపోదురు.)

సుఖ.—జస్వంతసింగు! ఆద్రోహినిబంధించి దూరంబుననుంచుము. మాకార్యసాఫల్యంబయ్యె. నాప్రాణప్రియుని మరలనాతండ్రిని శెఱవిడిపించియుంటిని. పిలిచికొనివచ్చుటకు మనసేనాధిపతినిఁబంపితిని. ఇప్పుడేవచ్చును. భటులారా! మీరిందు విశ్రమించుడి.

రజ.—తల్లీ! మేమీరాత్రిశ్రమించినఁదీరినపని తీర్తపోవును. నీతండ్రిసేనయు, విజయసేనునిసేనయుఁగలసియున్నది. మాసేనయత్యల్పముగానున్నది. విజయసేనునిం బట్టినయుదంతంబువిననతోడనేయాసేనయంతయుమాపైఁబడు. కార్యంబునెడు, కావునమనమిచట నుండఁజనదు.

సుఖ.—భటులారా! భయముపడదు. నాతండ్రిసేనాధిపతికిని మంత్రికిని నీవంచకునివంచనలన్నియుఁదెలిపితి. ఈక్రూరునిసేన వారునిర్మూలంబుసేయునటు లభ్రదపఱచితి. ఈద్రోహిసేనమిగిలియుంచిన సురాపానంబుచే స్మృతిదప్పిపడినది.

భటులు.—తల్లీ! నీసాహసంబసదృశంబు, నీయంతటివీరమాతను మేమెన్నఁడుఁగని యెఱుఁగము. వినియెఱుఁగము.

(దుర్గాగ్రహాద్యుమ్నుల ప్రవేశము.)

దుర్గా.—(సుఖమంజరినిఁగౌఁగిలించికొని) తల్లీ!నీసాహసంబీమహనీయుని సేనానిచే వినులదిందుగవింటిని. మితిలేనిసంతసముఁగంటిని

కం. తనయా సుఖమంజరినీ
మనమెంతటిఘనమొ; నాఁడుమమతవదలినే
నినుఁజెఱనుంచినయపకృతి
గణియింపకనన్ను నీవుగాచితివిరహిన్,

మ. మునుజన్మంబున నేనుజేసినమహాపుణ్యంబునన్నిన్నుగం
టిని; సౌభాగ్యముగన్న పేదఁబలెనుంటిన్ హర్షముగ్నుండనై

ఘనసౌందర్యగుణోన్నతున్వరుని౯గాఁగామించితెంచున్మనం
బున౯గ్రోధంబువహించి కారనిడితిన్మాష్టుండనైకూతురా.

(ప్రద్యుమ్నునిదిక్కుఁజూచి)

కం. ఘనుఁడవునీవనితలఁపక
మనమున౯గ్రోధంబుఁబెంచిమనుజాధముగా
నినునెంచితి; నవమానము
నొనరించితి; నెంతపాపినోనేనకటా.

ప్రద్యుమ్నుఁడు:—

ప్రద్యుమ్నా! నీవు నేగావించిన నేరంబు జేసందీరునో నేనెఱుంగ.

ఉ. మానవనాథయీమహినిమానకగల్గుహితాహితంబులు౯
వానికిఁగారణంబుగవచ్చునె? పూర్వభవంబునందునీ
కేనిటులేమిసేసితినొ! యేర్పడనీభవమందుమాఱుగా
బూనితివిట్టుసేయ; వగబూనుటకున్నతెమిద్దితెల్పరా?

మానవాధిపా. మీఱెనపన్నికిదుఃఖించుట యనుచితంబు. మానవులకీజన్మంబు
నంగలుగుపరస్పరస్నేహవైరంబులకుం గారణంబుపురాకృతంబుగాని వేఱొకటిగాదు.
అటుగాదేని

ఉ. ఒక్కనిఁజూచినంతమనముబ్బునుమోదమునంది; యట్టువే
ఱొక్కనిఁగన్నయంతటనెరెయోపికమానుచుదీర్ఘవైరిగా
నెక్కుడుగ్రోధమూను; గతబుద్ధి! పురాకృతకర్మదక్క! నీ
విక్కరణిన్విషాదమెదనేలవహింపఁగధారుణీశ్వరా.

మనమిరువురు సమ్మోదాంతరంగులమై యీ శుభాంగిని యీ కన్యారాశిని
గొనియాడుకొనుచుయుంబున నిటులఁ జింతించుటతగదు.

గీ. పూర్వభవమునఁ జేసిన పుణ్యమహిమ
నీదుతనయఁగఁ గంటివి నీరజాక్షి
నాపురాకృతసుకృతంబు నాదుకూర్పు
దైవమీరీతినాకుఁ బ్రత్యక్షమయ్యె.

[అనుచుఁ దలవంచికొనియున్న సుఖమంజరి కరగ్రహణంబుసేసి.]

సుఖమంజరీ!

కం. మెచ్చితినీసాహసముఁ
మెచ్చితినీగుణముసతిరో మెచ్చితినిన్నుఁ
మెచ్చితినిగానిబహుమతి
నిచ్చుటకున్లేదుదేహమిచ్చుటదప్పఁ.

కావుననాశరీరంబేనీకుదానంబిచ్చితి. ఈదేహంబిఁకనీసొమ్ము.

సుఖ:—ప్రాణవల్లభా! యెందుకు నాకునింతటి యుపచారంబులు. నాకుఁ బ్రాణంబు పతిగాన నాప్రాణంబు నేరక్షించికొనంజూచితి. నీకు నేఁజేసిన మేలేమి?

మ. ననునీరీతినిఁ జేర్కొనంబగునె? యోనాథా; మనోనాథ; నీ
కును నేఁజేసినమేలదేమి? నినునేఁగోరన్గదాయక్కటా
ఘనమాన్యుండగునీకునిట్టిచెడుగుల్గల్గెన్మహిన్నెరదో
షినినన్నెట్టులుపయామయాత్ముఁడయిరక్షింపన్దలంతోయికన్.

దురా:—తనయా! నీ నయవినయమ్ములు నామనంబునకు నతిహర్షంబొసరించె. సుఖమంజరీ! యీద్రోహివిషయనేనునిన్నికను బ్రాణంబున నుంచితివేల? ఇట్టిదుర్విషయుండుండుట భూమికిఁ బరువుగదా?

సుఖ:—తండ్రీ! ఆపాపాత్మునిఁ బ్రాణంబుననుంచి కారాగృహంబునందు గాతిదికులం బడఁజేసినచో నవదుర్మార్గులకు హితబోధకారిగానుండును గావున నానంతే

అనిడె వానికుతునకు వానిరాజ్యంబిచ్చి యారాజ్యంబు మనవులోఁబడినదిగాఁ గావించుకొనుట న్యాయమార్గంబని నాకుందోఁచెడు.

దురా:—తల్లీ! నీతాత్పర్యంబతిశ్లాఘ్యంబు. అటుగావించుట మేలని నాకుందోఁచెడు.

ప్రద్యు:—ఇమ్మార్గంబుత్తమోత్తమంబని నాయభిప్రాయంబు (అని సేనాధిపతిదిక్కుంజూచి)

సేనాధిపా! నీవీప్రకారంబు జరిగింపుము. ఆ విషయసేనుని రాజమార్గమునఁగొనిపోయి కలకాలంబు గారాగృహంబున నుంచుము.

సేనాధి:—మహాప్రభూ! చిత్తము. (అనుచు నిష్క్రమించును.)

దురా:—ప్రద్యుమ్నా! నాకుఁబురుషసంతతిలేదుగాన నారాజ్యంబునీకునిచ్చితి. ఉభయరాజ్యంబులు సుఖముగానేలుము. (అనుచు ముద్రాంగుళీయకమిచ్చును)

ప్రద్యు:—మామా! రాజ్యంబేలుట నీకుం బరువగాదోఁచిన మాకు సార్వకాలంబు దీవనలిచ్చుచు మావద్దనుండుము. మనమిఁకఁ బట్టణప్రవేశంబు సేయుదము. ఇచటనుండనేల?

అనుబంధము 25.

(మందిరమునకు నందఱు నిష్క్రమింతురు.)

తురీయరంగము.

(భటులు విషయసేనునిఁ జెఱకుఁ దీసుకొనిపోవుట.)

అనుబంధము 26.

విషయ:—భటులారా! ఏలనన్నిటుఁ బట్టిదెచ్చెదరు?

భటులు:—(తమలోఁదాము) తల్లినెంచరిపాపిని పీక్లేమిమూసెదరనీ యీడ్సండనీ

విషయ:—(స్వగతము. హా. దైవమా నన్నెంతటిదుర్దశకుఁదెచ్చితివి) (భటులంజూచి) భటులారా! ఈలాగేలపర్కెదరు. వాడుపాపంబునకు మీచేఁజిక్కంబడినది యర్థమేను. నాదుష్కృత్యంబునకుఁ గారాగృహవాసంబేమి హెచ్చుగాదు అయినను నేఁడెటుఁజేరకమున్న కూడిన యీజనులకు నాయనుభవంబుఁ దెలిపి దావానలంబుఁబలెదహించు నామదికి నించుక నెమ్మదికలిగించుకొని రెద

భటులు:---(తమలోఁదాము) (నిలంకి నిలండనీ, ఏమోఁ సెప్పరాదట.) సెప్పవోయి ఏమి సెప్పలావోసూతాము.

విషయ సేనుఁడు. ద్విపద.

భూసురులార; యో! భూపరులార
భాసురవిశులార । పాదజులార
విషమశరాగ్నిచే । వెతలందికుంచి
విషయ సేనుండవి । వేకినైయేఁడు
మానహీనుండయి । మహిని బోనాడి
హీనమానపుభంగి । నింటరంబులను
గుడుచుచుఁగుజనులఁ । గూడివర్తింప
వడఁకుచునడిచెడు । వాఁడువో చెలఁకు
చూడుడిజనులార । చూడుడివాఁడు
కాడువేఱొక్కఁడు । గనుఁడివాఁడేనె
ఎగ్గులపాలైతి । నేలయూబ్రతుకు
సిగ్గతియుఁకమీకుఁ । జెప్పెదనాడు
వికృతానుభవమయో । వీనులవినుడి
ఏకస్త్రీయములన । న్నేఁపకుఁడకట
కనులెత్తిపరకాంతఁ । గన్నదోషమున
గనుచున్నవాఁడనేఁ । గారాగృహంబు
పోయెనుమానంబు । పోయెధనంబు
పోయెజీవనమయో । పోదఃప్రాణంబు
తలఁచినదేమియు । త్రతిఁగన్నదేమి
చెలువనువలచితిఁ । జెటఁగంటేదువకు

పరసతిఁగోరిన । పాపాత్ముఁడవని
పరమదుఃఖంబులు । పడుచుండు నెపుడు
పరభామపూంతగాఁ । బరికించువాఁడు
పరమసుఖంబులు । పడయును నెపుడు
అనునీతివాక్యము । లన్నియువినుచు
ఘనపతివ్రతను నేఁ । గామించితకట
మనసిజుమలకలు । మాన్పఁదలంచి
వనితనుఘనపతి । వ్రతనుగోరితిని
శౌరానిపనియని । గానక నేను
వారకఘనపతి । వ్రతనుగోరితిని
దశముఖాదులగతిఁ । దలఁపకమరుని
వశుఁడనైఘనపతి । వ్రతనుగోరితిని
మంచిచెడుంగుల । మాటలుమఱచి
పంచనఘనపతి । వ్రతనుగోరితిని
చెలువలుపదివేలు । చెంతనుండినను
పలువనైఘనపతి । వ్రతనుగోరితిని
ఆయువుక్షీణించు । ననునదిమఱచి
వాయకఘనపతి । వ్రతనుగోరితిని
పాముతోసరసంబు । పాటించుభంగి
భామనుఘనపతి । వ్రతనుగోరితిని
సతిద్రౌపదినిఁబట్టి । సైంధవుఁ డెట్టి
గతిగనెనదిమదిఁ । గననైతినకట
జడుఁడుగీచకుఁడుండా । సైరంధ్రిఁగోరి

బడసినగతి నైనఁ । బాటింపనైతి
సతిదమయంతిని । సన్నుఁగాఁగనిన
పతితునిభంగంబు । బరికింపనైతి
మునుపులోమనుబట్టి । మహాఘాధముండు
గనినదుర్గతియైన । గమనింపనైతి
అవనిజఁబట్టిన । యసురునిగతిని
లవమాత్రమైననే । లక్షింపనైతి
విరటికేజనురార । వెడమతిగాను
గంటినికన్నుల । ఘనపతివ్రతను
పరభామఁగనినట్టి । పాపాత్ముఁడవని
పరముదుఃఖంబులు । పడుటయేగాదు
పరమునకుసుదాను । పరుఁడగునిజము
పరికింపుడిపుడునా । పరిభవమకట
కనుడిపుడేఁబడు । కాఁతియలెల్ల
మనుఁడిఁకఁబరభామ । మాతగాఁనెంచి
ఇహాపరసుఖముల । నిచ్చింతురేని
మహిఁబరభామను । మాతగాఁనెంచి
బ్రతుకుడియిదేమీకు । పరమధర్మంబు
క్షితిదీనికెనమైన । శ్రేష్ఠధర్మంబు
లేదుసందేహంబు । లేదిదినిజము
పోదునుజనులార । ప్రొద్దాయెనాకు
జెలికాఁచియున్నది । చెచ్చెరఁబోయి
యుతియనైయచటనే । నుండెదనకట.

భటులు:---దీనికి యుప్పుడురా దర్మాదస్త్రంబులు మనమెచ్చినవి.

విషయ:--భటులారా! నిజము. అనుభవించినవానికిఁ దోఁచినంత చదివినవానికిఁదోఁపదు.

భటులు:---ఇఁకఁ జెలఁగు పెళ్ళము.

(నిష్క్రమింతురు.)

ఉత్తరరంగము - వివాహమండపము.

ప్రద్యుమ్నుఁడు - సుఖమంజరి - దురాగ్రహుఁడు - బ్రాహ్మణులు.
ముత్తైదువలు.

[సుఖమంజరి ప్రద్యుమ్నుఁడు వివాహవేదికపైఁ గూర్చునియుండుట.]

బ్రాహ్మణులు:—(పరాత్పరవృత్తము.) (* ఇదిసప్తమచ్ఛందంబునఁబుట్టిన 23వ వృత్తము. జగణము. రగము.)

ధరాతలంబునందున్। నిరంతరంబుమీకున్
చిరాయువున్ శుభంబున్। పరాత్పరుండొసంగున్

అనుబంధము 27.

ముత్తైదువలు:—పాలాశదళవృత్తము.

సరసరసభరితముగ। సరసిజముఖులే
లరయుచును గరివరదు। నధికముగఁ బాడన్
దురితహరుఁడమరవర। దుఁడుమనము మెచ్చన్
పరమశుభ మిరువురకుఁ। బదిలముగ నిచ్చున్.

మంగళమహాశ్రీవృత్తము.

శ్రీవిభవయుక్తుఁడయి। చిత్తభవరక్తుఁడయి। సిద్ధజనముక్తికి నిజోక్తై
దేవగణసక్తుఁడయి। దీనగుణరిక్తుఁడయి। తేజరిలు మాధవుఁడు మీకున్
పావనపుఁజీవనము। పాయని యశోధనము। ప్రాభవము నిచ్చెదు నటంచున్
భావమునఁ గోరుచును। భామినులు భక్తిమెయిఁ బాడెదము మంగళమహాశ్రీ.

అనుబంధము 28.

(అందఱు నిష్క్రమింతురు.)

(*Appendix.*)—అనుబంధము.

అ ను బ ం ధ ము 1.

మాండురాగము - ఆదితాళము

సూత్ర:--శ్రీదేవా మహాదేవా భావమ్మునను సదానంస్మరింతూ ‖ ప ‖

ఘనుని నిన్ను మనమునందు దినదినము చేసదా

నయభయముల కమకులచేసూ కనునను కరుణా ‖ అ ‖ శ్రీ‖

కాలకాలముల నిన్ను కలుషహారా కృపబ్రోవా

వేడెదము నిరతమ్ము కనుమము

దురితహారా ధరణిధరా భావమ్మునను ‖ శ్రీ ‖

అ ను బ ం ధ ము 2.

రాగము - తాళము.

పటి:--భాసురములు మఖ వాసరములుగన వాసుమబాణుని యామెతదివములు ‖ప‖

కొమ్మలచెలిమిని కోమలపల్లవ కూటప్రచనల్ గోవనములు ౧‖

పికవాదములుకుహూ ప్రియపంచమదన పీనామానసు గానామృతములు ౨‖

శుకపికశారికా సుఖమృదుపదములు సుమనోభిరామమై శోభిల్లుదినములు ౩‖

స్ఫురదరుణాంశుక శోభితశాఖలు స్మరతరుదోహద స్మారకసుమములు ౪‖

అ ను బ ం ధ ము 3.

శంకరాభరణరాగము - ఆదితాళము.

సుఖ‖సుదతి కాంచుమ శాసన విభవము

వినుము - పికముల - కలరవము ‖సుదతి‖

చారు‖ అందమౌ - ఈతరు బృందముగాంచుట

ఎంతయు సంతస మదికొనరించుట ‖అంద‖

స్వీత‖ కాంచుమాహారిణము - కనులపండువుగను

దిరుగుటగని మది కింబొదవెఁ ॥సఖి॥

చారు॥ కమల - నేత్రరో - గనుమీ భ్రమరాళిని
సుమవాటముల - మకరందము - గానెడి ॥ అంద ॥

అ ను బం ధ ము 4.

శంకరాభరణరాగము - రూపకతాళము.

ప్రద్యుమ్న:—తాళజాలను మారుబారి నేనీవనంబునఁ
మందమారుతములనన్ను గ్రుందజేసెడిఁ ॥ తాళ ॥ ౧ ॥
రాజసుతను నెపుడుగాంతునో కన్నులారఁగ
కౌతుకమునా కంచుకేళుల నెపుడుదేలుదునో ॥ తాళ ॥ ౨ ॥
మల్లెపువ్వులు మావిమొగ్గలు మదినిగలచెనుఁ
తాళజాలా - తాపమునే - తాళ - నేనికా ॥ తాళ ॥ 3 ॥

అ ను బం ధ ము 5.

బేగడరాగము - రూపకతాళము.

సఖులు:—అందము శుకరు బృందము శోభిలె
నావనందనంబుఁ బోరె భాసిలెమిగులఁగ ॥ అంద ॥
కలవాదా కలనాదా పళిమోదా స్మరకాదా
బాలరసాలము చిగురులమెచి గనుఁగొనిరొద ॥ ౧ ॥
విరిబొమ్మ విభవమ్ము కనుఁగొమ్మ కనులారా
కమ్మని తావుల కనిమి కల విచటను కను ॥ ౨ ॥

అ ను బం ధ ము 6

కాపీరాగము - ఆదితాళము.

సుమ:—వెతపలాడు చాలునిఁకలే
హితమే మతినమ్మితమే మతమే ॥ వె ॥
వైరిగజ హరియయువిరతము వినుగను
శూరుడఁను సనుఁగను సమ్మిమూ
హితమే యిదిసమ్మితమే మనుతమే
కానివారిగాంచూడు కావు రామజక్కాడుశీరుడవు నీవు ॥ ౧ ॥

అనుబంధము 7.

హిందుస్తాని తోడి రాగము - ఆదితాళము.

దురా:—పలుకకున్రొవ్యా హీనసేవకా మేరామీయా ‖ ప ‖
కండలు మెండై యుండుదె నీవిటు
దండించెద ఖండించెద కండలను చెక్కించెద ‖ ప ‖ ౧ ‖
దండిగ తింటిత్తిని కండలచె గుండుపడి
యుండుదువె దండించెద ఖండించెద కండలను ‖ భ ‖ ౨ ‖

అనుబంధము 8.

రాగము - తాళము.

సుఖి:—మోహనాంగుడకటరాక నిలిచెనకటా ‖ ఆ ‖ ఆ ‖ ఆ ‖
ఏమిసేయుదోపదారి మోహనాంగుడకటరాక
మనము దేవెంపనతిడక్కొ కననుపథము నేను
మనసిజు డేమొమరచెనను మదినిదిగులుఆయె ‖ మో ‖

అనుబంధము 9.

విషయు:— శంకరాభరణరాగము - రూపకతాళము.
సరసిజవదన - సుగుణా - సారిస్సాంగినిను నే - గానకున్నమ్మానజాల ‖ సర ‖ పల్లవి ‖
నారీ - ధర - మరునారి - ననుగూడక - నినునేనువిడక
ననవిల్తుకేళినిచేరచేరెద - నానరొంలరమ్ముసరస - మూనలేనుమూగిలిగను ‖ సరసిజ ‖ ౨ ‖

అనుబంధము 10.

బేగడరాగము - ఆదితాళము.

మాయు:—నీపదదాసుడా రాజ రత్నమ
చూపుమా కరుణానను తాపమువలపక
మీపని నల్పుభూ దాపన నుండెద

రాజవరకరుణను చనవున ననుగను
వినయ విధేయుండైతి స్వాతుండయి ॥ మీ ॥

అ ను బం ధ ము 11.

బేహాగురాగము - ఆదితాళము.

కీతతార:--సారసనయనా సైపా-భూరివిరహాగ మేపా ॥ సా ॥
కూరిమి సతినీ-చేరగమానీ-దూరమునా-కునా
యేదినమయినా-నీదయబూనునీదార- నను-మానా
శ్రీదయూనే-శ్రీనరూనై-మోదావాయక-నీకవునా ॥సార ॥ ౧ ॥

అ ను బం ధ ము 12.

జంజూటిరాగము - రూపకతాళము.

దరు:—వినుడి తెల్పెద నీనులారంగ వనిత జన్మము
ఘనమునందూ మునిమునంగా వినుండిచిందుగా ॥ వి ॥
సవనమందున నీతి పెంపొంద్రుడు నరస నిల్పుచూ
సుతనునిచ్చె సుఖము బెంచె సులలితంబుగా ॥ ౧ ॥
సుత మెచ్చినరాజవరాళిని అవనిపాలునీ
ధవునిచేయు మనుచు దల్పె దురాగ్రహుండు ॥ ౨ ॥

అ ను బం ధ ము 13.

రాగము - తాళము.

గునతి:—కామిని కనూ కామునిబాణ నారినీ ॥ క ॥
కాకమేపుచు భూరి తాపసికైనా
తాపము కలిగించుచూ ॥ ౧ ॥
నీదు ముంగురులాను నీటుగ గాంచి
మీదుమీరగ వచ్చెనూ ॥ ౨ ॥

రాగము - తాళము.

కామినీ కాంచుచూ కాయజూని మిత్రునీ

విరహాగ్నులా వేగలిడూ వీచివీసురేమనూ ॥ ౧ ॥
పక్షిపణీ చలువలచే సారసాక్షి నేమనూ ॥ ౨ ॥

రాగము - తాళము.

అందగాఁడు సుందరీవీఁడు ॥ పల్లవి ॥
మందయానరో మొగము చందమామ వాఁడు ॥ అను ॥
యౌవ్వనభరితుఁడు జవ్వని గాంచవె
మవ్వంపు నగుమోము మరులారు వలపూ ॥ ౧ ॥
కాయజురూపము హాయము నేయును
శ్రీయుతముగ వీని చెలువెన్నవశమే ॥ ౨ ॥

అ ను బం ధ ము 14.

శంకరాభరణరాగము - త్రిశ్రగతితాళము.

దరు:— ఔరా మాటాడుమింక ధరమున తరుగును శిరమును క్రూరాత్మా ॥ పల్ల ॥
ధీరుండని నన్నెన్నక నాతనయుధిక్కరించె
శూరుండవైతి యూరారా ॥ ఔరా ॥ ౧ ॥
ఖలిన్నిక నిన్నిక గలతలఁబెట్టిత్వరితముగయమపురి పురినిక జేర్చద ॥ ఔ ॥

అ ను బం ధ ము 15.

యమున్కల్యాణిరాగము - ఏకతాళము.

సుఖః— అతిశోకమాయె ఆయతమాయె
ధృతిలేదాయె మతిపోదయె ॥ అతి ॥ పల్లవి ॥
నక్కలుకూసె దిక్కులుమాసె
అక్కటఘోరా చెలువాసములో అడలితిని బడలితిని ॥ అతి ॥ ౧ ॥

అ ను బం ధ ము 16.

బేగడరాగము - ఆదితాళము.

ప్రచండః— మీపదా - దాసుడా - భూవరా - వచ్చితి ॥ విూ ॥
ఎప్పుడు - మిమ్మును - తప్పకపలదుము

మెప్పుతో - నుండెద - సత్యము - సత్యము ॥ మీ ॥ ౧ ॥
ననునిపుడిచటికి - పిలువను - బంపిన
కారణమరయనే - గోరెద - తెలుపుమా ॥ మీ ॥ ౨ ॥
వినయ ఒకేయిద్దైలీ స్నాతుడయి ॥ మీ ॥

అ ను బం ధ ము 17.

బ్యాండు రాగము - రూపకతాళము.

ప్రద్యు:—కఠిన విశిఖ కోటిచే-కలంతు ద్రోహినీ
దుష్టునీ-నీలకంఠదా-నిలా-నే-వేగా
మతము-మహిమ-వదయచేసెదా ॥ కఠిన ॥ ౧ ॥
ఆ దురాగ్రహు రాజునుకూర్చి-భూచక్రనుముదజలధిని జేర్చి
వీరధీరుడగుచునై-తెలయువాడ-పేద్ర-తో ॥ కఠిన ॥ ౨ ॥

అ ను బం ధ ము 18.

(గజులు) రాగము - తాళము.

సుభ:—హేసఖా - నినువీడి - నేనెటు లోర్తును
భారమీభువినునా - సైపానోప ॥ ౧ ॥
కానను నినుగనా గోరితీ నాప్రియా
చేరుదూ నైటులరామా తాళాజాలా ॥ ౨ ॥
పత్రిరూ యుదుముల జెందగా నీవెటు
రమోగరి నిలుతును తాపామూయో ॥ 3 ॥

అ ను బం ధ ము 19.

నోటుస్వరము - ఏకతాళము.

ప్రద్యు:—బోటీమరుని ఆటాలకు - ఆటాలకు పాటలకు
రా - రావె వేవేగ - రంజిల్లగాను ॥
సుభ:—రా - రా - కందర్పక్రీడాలకు - క్రీడాలకు
మేడాలకు రావోయి వేవేగ రంజిల్లగాను ॥

ప్రద్యు:—కాంతారో కంతూని రంతూలు తాళా
ఇంటేరా సంతాప మెంతేనిజాలు మంతపము సంతరించి
కాంతునినిగాక వడిచెంతకూను చేరరావే నైపజాలనేక ॥ ౧ ॥

సుఖ:—భూరికసౌఖ్యము లారయనందా చేరరార హేరాళిని
నాళితాళి తాయు మారవలదు శేరబారగాననుక
బ్రోవరాదా వేగరార రూపజాలనేక ॥

అ ను బం ధ ము 20.

బ్యాండు రాగము - ఆదితాళము.

దురా:—వెసనాము తాళనే వసుధాతలంబునందు నిల్వను
బరువాయెనాతను వెల్లను ధరణీని నేమననీగతి
తరమె దేవా సైపాజాలను ॥౧॥
సతిలేనిదిపతి యంచును క్షితిలోననన్ను దూరగ
అకిహీన నై తినోపం జాలను

అ ను బం ధ ము 21.

మాంఢ్ రాగము - చాపుతాళము.

సుఖ:—హా దైవమే గతినాకు పతిబాసెను నన్నూ
పతిబాసెను నన్నూ బాసిపోయెనే ॥ హా ॥
హీనునిచేత బడితివా నాథా దుష్టునిచే నీహనూ
పాపి బ్రతుకిలనా నేమనుదు నెటులా.

అ ను బం ధ ము 22.

బేహాగ్ రాగము - ఏకతాళము.

సుఖ:—నారీ - బలామిలా - జూపగా - మానైదనుం
ముదముబీర - మోహమార - మోహనాంగునిక
రొటులనైనా - మోసగించి - దాటించెదనేక - వదలాను నేనువానివదలాను
నేనువాని నై వదలాను నేనువాని॥ నారీ॥

అనుబంధము 23.

రాగము - తాళము.

నారదుడు:—ఘోరకర్మమొనరించి ఘోరుడైలి సేనిల
ధారుణీశలెల్లర తీలలనొక్కెద
యీశుబట్టిరయేచెను సుమానులంపుడు
వానిగాను నాసహవాసమెన్నను
టోసమునకనెల్లర వానిజెరచిశురులను
కొంచిసేపు రాజుగా మీసదు క్వెద

అనుబంధము 24.

రాగము - తాళము:

విషయు:—భూరి మోహంబు మీరగాను మారు కేళికా
మేర - మీరి - నారి చేరి - కేరికూడుదుక
ఇపుడే వేగబోయి సహసంబు మీరగా మదనకదన మొదవగా
కానవమందు చానుపొంది సంతసమందు
భూరిమోసంబు తెలియదారెు మోహపాశమై
మోసమూని చానగసముద్రోని పోరెుద ॥౧॥

అనుబంధము 25.

కాపిరాగము - ఆదితాళము.

ప్రద్యు:—ఆనందమాయెను - మానాసము - మానాసము - మదిసంతాసను
ఘనమానందమాయెను మానాసము ॥ ఆనం ॥ ౧ ॥
దీనవనాథునా - మానసుధనా
మానాసము - మదిసంతాసము
ఘనమానందమాయెను - మానాసము ॥ ఆనం ॥ ౨ ॥

అనుబంధము 26.

కాపీరాగము - ఆదితాళము.

పదము:— వ్యసనామునాలా ఆరయిమ మదినైటుల
సహించు నీవిరహరోగము ధరింపగ సాధ్యమెనాకు
పాపికైవా మిగలీని చేసెనన్ను అక్కటా
బ్రహ్మవ్రాత కాదనంగఁ రయేరికైనా సాధ్యమె
నేనో పాచాలను ఈభూరి చింతను ॥ వ్యస ॥ ౧ ॥

అనుబంధము 27.

జంఝూటిరాగము - ఏకతాళము.

ముత్తైదువలు:— పూయూదుగంధము పొందూగానుదీనికి, యిక ॥ ప ॥
రాజవరామారుసకు మోదమాహచూడరె ॥ యిక ॥ ౧ ॥
మనోజునిమందుయిదీ మోహసారపూరము, యిక ॥ ౨ ॥
ఆనంగునిఅంగమిది అంగజాలదూర
రాజవరామానిమలా ఆటలివిచూడరా, యిక ॥

అనుబంధము 27.

కమజురాగము - ఆదితాళము.

ముత్తైదువలు:— తాంబూలము వేయరా రాజవరా ॥ ప ॥
సంబారమెంపృమన మింబారురాగపూర ॥ అనుప ॥
తాంబూలచర్వణము గంబూరకలితమ్ము
బింబాధరారుంతము సంభోగసాధనము
సౌరభసతియుంతము, శారీరసుఖదము
తారుణ్యసూచకము, మారునియూపథము.

అనుబంధము 28.

ఇంగ్లీషు నోటురాగము - త్రిశ్రగతితాళము.

శ్రీవరా మురా సురా హరా కరుణా భరణా
నిజభక్త భరణ చారుతరుణ శోకహరణ ॥ శ్రీ ॥
నీకోమల పదసారస భక్తి దానమునుక్ - నీ
కైవల్యపద సౌఖ్యము ప్రాకటముగనుక్
నాకొసంగుము కరుణనిక సౌచ్యతి కొరణుక్ - నాకీ
దినుతా కరిసౌఖ్యకృతా సూరినుతా దీనహితా కమలుతా ॥ శ్రీ ॥

మంత్రతంత్రములు:— మంత్రి రత్నాకరములు, మళ శమంత్రములు, సమ్మోహన శాస్త్రము, సకలమంత్రోపాసనక్రమము వగైర

వేదాంతములు:— సీతారామాంజనేయ సంవాదము, శు వేదాంత తమోభాస్కరము, బ్రహ్మవిద్య, కైవల్యనవనీతము, భగవద్గీ ముముక్షుజనకల్పము, భంహుసేన్ దాసు తత్వములు, వేమనపద్యములు, శివగీ సుజ్ఞానరత్నావళి వగైరా.

ఉపనిషత్తులు:— కొలది రకములు.

సంస్కృతకావ్యములు, నాటకములు:— నీతిశా ములు, భర్తృహరి సుభాషితము, రఘువంశము ఇంకా ఇతరములు.

వ్యాకరణము, అలంకారము:— శబ్దమంజరి వగైరా.

నిఘంటువులు, అమరము:- ఆంధ్రనామ సంగ్రహము ఆంధ్రపదపారిజాతము, గురుబాలప్రభోధిక వగైరా.

ఆంధ్రగ్రంథములు:— అపూర్వ సంఘసంస్కరణము, భ తము, భాగవతము, రామాయణము, గుప్తభావప్రదీపిక, చాటుపద్య మణిమ జరి, శృంగారకంఠాభరణము, శృంగార రసాలవాలము, శృంగార సావిత్రి :

శతకములు:— కవిచౌడప్ప శతకము, కన్యకాంబతారావళి, క గుణాదర్శనము అను శ్రీ తిరుపతి వెంకటేశ్వర శతకము, పెద్దచ్చు శతకముల టీకా తాత్పర్య శతకములు వగైరా.

కథలు, వచనములు:— నిజమైన కాశీమజలీ కథలు, క రామేశ్వర యాత్రాదర్పణము, తెనాలిరామలింగని వింత కథలు, నలుగురు ర్ల కథలు, మదనకామరాజు కథలు మొదలగు చాలారకములు గలవు.

నవలలు:— అనురాగవిపాకము, సుశీలామైనావతి, రాజమండ్రి బెజవాడ, చెన్నపట్నము వగైరాలు ఎన్నోవందల నవలలు గలవు.

జీవిత చరిత్రములు: — ఆసియాఖండ విజ్ఞాన రహస్యము దేశనాయకుల చరిత్రలు వగైరా.

ఆనందమయములు:— పడకటింటి రహస్యాలు, సతీపతి కుతూ హల రహస్యములు వగైరా.

చిరునామా:— ఉప్పల లక్ష్మీకాంతమ్మ, బుక్ సెల్లర్ అండు పబ్లిషర్. జయశంకర్ అండు కంపెని; 13/79, బొడ్డు రామయ్యగారి సందు; బుర్జుపేట, విశాఖపట్నము.

డ్రామాలు:- బలిజేపల్లి, పానుగంటి, రామనారాయణ, చక్రవధా
లు, కోలాచల, చిలకమర్తి, ద్రోణంరాజు, చెన్నపట్నం, కాకినాడ, బెజవాడ,
జమండ్రి వగైరా ప్రాంతముల ఎన్నోవందల డ్రామాలుకలవు.

కీర్తనలు:- అద్యాత్మరామాయణము, కబీరుదాసు, భగవన్నామ,
మదాసు, హరిభజన, హరినామ వగైరా కీర్తనలు.

హరికథలు:- అనసూయ, చంద్రహాస, సావిత్రి, పెద్దదాసు,
క్మాంగద వగైరాలు.

నాటకములు:- ధర్మాంగద, మైరావణ, సంతవేలూరు, ప్రహ
దలు, వీరభద్ర. రామ నాటకములు వగైరాలు.

పదములు:- కుశలాయకం, గంగావివాహము, వైకుంఠమహాత్మ్యం,
రదరామాయణము మొదలగునవి.

జంగంకథలు:- కాంభోజ, కామమ్మ, బొబ్బిలి, బాలనాగమ్మ,
మ్మరి గుండయ్య వగైరా.

యక్షగానములు:- కపటవేశ్యా నాటకము, రుక్మాంగద,
కుడాచలము వగైరా.

పాటలు:- ఊర్మిళాదేవి. తులసిగోవిందము. పడవపాట. మేలుకొ
పులు. విచిత్ర విడికథ సవాలు. లడ్డూ. పకోడి సంవాదం చెన్నపట్నం. బెజ
డ, రాజమండ్రి. మొదలగునవి.

ద్విపదలు:- బాలభాగవతము. నలచరిత్ర. వగైరాలు.

సంగీతములు:- గాయనగాయనీయ పారిజాతము. సంగీతసర్వార్థ
రసంగ్రహము. గానవిద్యావినోదిని. గట్టుపల్లివారివి మొదలగునవి.

వైద్య గ్రంథములు:- బాహటము. చింతామణి. ప్రసిద్ధఆంగ్లే
పఔషదయోగములు. వైద్యనిఘంటువులు. శుశ్రుతశారీరస్థానం చెన్నపట్నం.
జమండ్రి. బెజవాడ తదితర ప్రాంతముల వైద్య గ్రంథములు చాలకలవు.

జ్యోతిష గ్రంథములు:- కాలచక్రం. బృహజ్జాతకం. చెన్నపట్నం.
జవాడ. రాజమండ్రి. కాకినాడ తదితర ప్రాంతముల వగైరా ఎన్నోకలవు.

ఆక్టులు, పాకశాస్త్రములు, ఫారుసులు. వర్తక మర్మములు మొదలగునవి.

బృహజ్జాతకము 2-0-0 గ్లేజు 3-0-0
కాలచక్రము 1-0-0 గ్లేజు 1-8-0
జ్ఞానప్రదీపిక అను మళయాళ ప్రశ్నలు వెల 5-0-0
తిలకఫల విజ్ఞానమును పుట్టుమచ్చల ఫలము 0-3-0
కేరళపంచపక్షిప్రశ్న శాస్త్రము 0-8-0
రసయోగ రత్నాకరము 2-0-0
సుశ్రుత శారీరస్థానము 2-8-0
సర్పశాస్త్రము 0-8-0
షర్బత్ పాక రత్నావళి 0-6-0
సహదేవ పశుచికిత్స 0-6-0
వైద్య శతశ్లోకి 0-4-0, 0-6-0
అనుపాన మంజరి 0-8-0
నాడీనిదానము తాత్పర్యం 0-4-0
నాడీజ్ఞానము 0-4-0
బ్రహ్మవిద్య 0-2-0
శుష్క వేదాంత తమోభాస్కరము 3-0-0
సీతారామాంజనేయ సంవాదము
సంగ శేషాచలశాస్త్రిగారి ఆంధ్రటీకా తాత్పర్య విశేషార్థ సమన్వితము వెల 3-8-0 గ్లేజు 6-0-0
వైద్యనవనీతము 5-8-0
ధ్యానామృతం 0-6-0
సమ్మోహనశాస్త్రము అందు అదృష్ట తాజము 1-8-0
అభ్యాసన చక్రము 0-4-0

వేదాంత భక్తి కీర్తనలు 0-1
యాజుషప్రయోగ చింతామణి 2-0
వ్రతచూడామణి 2-0
సకల మంత్రోపాసనక్రమము 0-6
దేవీస్తోత్రకదంబము 0-8
శివస్తోత్రామృతం 0-4
కవిచౌడప్ప శతకం 0-2
కల్కిపురాణము 0-12-0, 1-4
తెనాలిరామలింగని కథలు 0-4
రంగదాసు భజన కీర్తనలు 0-4
సుశీల మైనావతి 0-8
మరకతవల్లి 0-10
శమంతసేన 0-4
దొరికితివిరా దొంగ 0-6
నేనే దొంగను 0-8
విషాద వాసంతిక 0-6
వలపుల మడుగు 0-4
శకుంతల జనన నాటకం 0-8
వైకుంఠ మహాత్మ్యం 0-8
ఉషాకళ్యాణం బాణాసురయుద్ధం 0-12
కపటవేశ్యా నాటకం 0-10
మైరావణ నాటకం 0-8
ధర్మాంగద నాటకం (పాలుట్ల) 0-6
ఉషా నాటకం (తిరునగరు) 0-4
వీరభద్ర నాటకం త్వరకవి 0-10
పడకటింటి రహస్యాలు 1-0

ఇంకా అనేక రకములు గలవు.

కాలమానపరిస్థితుల ననుసరించి ధరలు మారుచుండును.

చిరునామా:— ఉప్పల లక్ష్మీకాంతమ్మ, బుక్ సెల్లర్ అండు పబ్లిషర్.
జయశంకర్ అండు కంపెని; 13/79, బొడ్డు రామయ్యగారి సందు;
బుర్జుపేట, విశాఖపట్నము.

నవీన ప్రింటర్సు. విశాఖపట్నం. 9-11.